
ANN తెలుగు
Follow: @ANNTELUGU
05-12-2024
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 04 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## భగ భగ మండుతూ భూమిని తాకిన గ్రహశకలం

ఆకాశంలో గుర్తించిన
12 గంటల్లోనే భూమిని తాకిన వైనం

రష్యాలోని యకుతియా
నిర్మానుష్య ప్రాంతంలో పడిన శకలాలు

అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగలేదని
వెల్లడించిన అధికారులు

వివరాలు 2లో

లోకల్

## మరో రెండు ఆర్టీసీ బస్ డిపోలు

- పెద్దపల్లి, ములుగులో ఏర్పాటు
- రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్




02

నేషనల్

## గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు?

- ఇటు బాబు.. అటు ప్రధాని సానుకూలం
- త్వరలోనే మచ్చలేని నాయకుడికి కిరీటం




02

ఇంటర్నేషనల్

## అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరండి

- కెనడా ప్రధానికి ట్రంప్ చురకలు
- ట్రంప్‌తో భేటీ అయిన కెనడా ప్రధాని ట్రూడో



02

## సీతక్క మరో విజయం



- ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంకు ఆర్టీసీ డిపో మంజూరు
- నెరవేరిన ఏజెన్సీ ప్రజల చిరకాల వాంఛ
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క.. మంత్రి పొన్నంకు ధన్యవాదాలు

**హైదరాబాద్, ములుగు, మహా:** ములుగుకు మంత్రి సీతక్క వరాల వాన కురిపిస్తున్నారు. పట్టుబట్టి సాధించుకువెళ్తున్నారు. ములుగు అభివృద్ధే ఎజెండాగా దూకుడుగా ముందుకెళ్తున్నారు.

మిగతా 2లో



## కేసీఆర్ గారూ.. శాసనసభకు రండి


### మీ అనుభవాల్ని తెలంగాణ ప్రజలకు పంచండి

- ఒక ఎకరాతో కోటి రూపాయలు ఎలా సంపాదించొచ్చో వివరించండి
- పదేళ్ళు అధికారంలో ఉంది మీరే కదా..
- పది నెలలకే మమ్మల్ని ఎందుకు దిగిపో అంటున్నారు
- ప్రజాపాలనపై విపక్షాల తప్పుడు ప్రచారం.. విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- ఏడాదిలో 55వేల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా?
- పెద్దపల్లి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. 9 వేల మందికి నియామక పత్రాలు
- స్కిల్ యూనివర్సిటీకి ఏడు కంపెనీలతో ఒప్పందాలు

ములుగు కేంద్రంగా..

## తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

### తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదు



- 55 ఏళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఇదే రికార్డు
- 225 కి.మీ. దూరం భూ ప్రకంపనలు
- వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తో పాటు విజయవాడ, విశాఖలోనూ.. ప్రభావం
- అధికార యంత్రాంగం హై అలర్ట్
- మళ్ళీ వచ్చే అవకాశం- ఎన్‌జిఆర్ఐ శాస్త్రవేత్తలు
- 6 దాటితేనే ముప్పు.. పాత భవనాలు, పగుళ్ళ నిర్మాణాలు క్షేమం కాదు
- అపుడు భద్రాచలం.. ఇపుడు ములుగు

**హైదరాబాద్, మహా:** తెలుగురాష్ట్రాల్లో భూప్రకంపనలు ఉదయమే కలకలం రేపాయి. 55 ఏళ్ళ రికార్డును బద్దలు కొట్టి.. భయాందోళన కలిగించేలా ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం పుట్టింది. ఇటు హైదరాబాద్ దాకా, అటు విశాఖ దాకా ప్రకంపనలు తెలుగు ప్రజలను వణికించాయి.

మిగతా 2లో

| బంగారం ధరలు | |
|---|---|
| 24 క్యారెట్ | 77,780 |
| 22 క్యారెట్ | 71,300 |
| సిల్వర్ (కేజీ) | 91,000 |

| స్టాక్ మార్కెట్ | |
|---|---|
| సెన్సెక్స్ | 80,956.33 |
| నిఫ్టీ | 24,467.45 |

## ప్రజాపాలన విజయోత్సవాల జోరు

- ఎకోటూరిజం ప్రాజెక్టు ప్రారంభం
- ఎలక్ట్రికల్ వాహనంలో సందర్శించిన సీఎం రేవంత్




03

## పెద్దపల్లికి వరాల జల్లు

03

## అరెస్ట్ చేయకుండా.. ఆదేశాలు ఇవ్వండి

- కేసు కొట్టివేయండి
- హైకోర్టులో హరీష్ రావు క్వాష్ పిటీషన్ దాఖలు



02

ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 190 | 230 | 250 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 170 | 210 | 220 |

ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 6.20 | 186 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 6.20 | 186 |
| రిటైల్ గుడ్డు ధర | 6.57 | 197.16 |

తెలంగాణలో ఆర్టీఏ చెక్‌పోస్టులపై

## ఏసీబీ దాడులు

ఆదిలాబాద్, నల్గొండ, గద్వాల్ జిల్లాలో ఏసీబీ తనిఖీలు.. మహా ఎఫెక్ట్

### రాష్ట్ర వ్యాప్తంగా చెక్ పోస్ట్‌లలో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వానికి నివేదిక- ఏసీబీ

**హైదరాబాద్, మహా:** తెలంగాణ వ్యాప్తంగా పలు ఆర్టీఏ చెక్ పోస్టులపై ఎసిబి మూకుమ్మడిగా దాడులు నిర్వహించింది. రవాణాశాఖ పరిధిలోని పలు చెక్ పోస్టులు అవినీతికి అడ్డాగా మారాయని, మహా పత్రికలో ప్రచురితమైన కథనాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ కావడంతో ఉన్నతాధికారులు నిఘా వేశారు. పలు చెక్ పోస్టులపై ఒకేసారి దాడి చేశారు. పాల్వంచ చెక్ పోస్ట్ తో పాటు పలు చెక్ పోస్ట్ లపై నిఘా ఉంచారు. పత్రికల్లో కథనాలు రావడంతో పలు చెక్ పోస్టుల అధికారులు ముందే అలర్ట్ అయ్యారు. దీంతో నిఘా ఉంచి సమయం చూసి అధికారులు దాడులు నిర్వహించనున్నారు. మహా పత్రికలో వరుస కథనాల నేపథ్యంలో ప్రభుత్వం స్పందించగా, అక్రమాలపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఎసిబి అధికారులు తెలిపారు. అదిలాబాద్, నల్గొండ, గద్వాల్ జిల్లాలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. ఆదిలాబాద్‌లోని భోరాజ్, నల్గొండలోని విష్ణుపురం, గద్వాల్‌లోని అలంపూర్ చెక్‌పోస్ట్‌లో ఏసీబీ సోదాలు




మహా ఎఫెక్ట్

జరిగాయి. అక్రమాలు జరుగుతున్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. రూ.1.78 లక్షలు స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, అక్రమాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు.

## కేసీఆర్‌కు బిగ్ షాక్

### పార్టీ ఆఫీసులకు భూ కేటాయింపులపై హైకోర్టు సంచలన నిర్ణయం

కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదికి ఆదేశాలు

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. మాజీ సీఎం కేసీఆర్ తో పాటు ప్రస్తుత ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. పార్టీ ఆఫీస్ ల కోసం చౌకగా భూమి కేటాయించారని అప్పటి సీఎం కేసీఆర్ ను ప్రతివాదిగా చేరుస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. దీనిపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం హైదరాబాద్ తో పాటు జిల్లాల్లో తక్కువ ధరకు భూములు కేటాయించారని పిటిషనర్ వాదించారు.

మిగతా 3లో



## భూకంపానికి కాళేశ్వరం ప్రాజెక్టూ ఓ కారణం

సీనియర్ సైంటిస్ట్ బీవీ సుబ్బారావు

03

## మహారాష్ట్ర కొత్త సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్

నేడే ప్రమాణం

03

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి

### యువవికాసం సభలో సీఎం ప్రకటన

**పెద్దపల్లి, మహా:** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సభలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఫలితాలను విడుదల చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి ఎన్నిక అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలి, కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిమని, మీ అందరి అభిమానంతోనే తాను సీఎం అయ్యానని అన్నారు. మీ ఓట్లతోనే మాకు పదవులు వచ్చాయన్నారు.



# సీతక్క మరో విజయం



(మొదటిపేజీ తరువాయి)

అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి, ఇటు మంత్రుల నుండి అన్నీ సాధించుకుంటున్నారు. పనిలో తనకు సాటెవరులేరు అని నిరూపించుకుంటున్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యలను తన శక్తితో, యుక్తితో సులువుగా పరిష్కరిస్తున్నారు. నియోజకవర్గంలోని ఏటూరునాగారంకు బస్ డిపోను సాధించారు. మూడు రాష్ట్రాల సెంటర్ గా ఉన్న ఏటూరు నాగారం కి ఆర్టీసీ బస్సు డిపో మంజూరు కావటం పట్ల రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఏటూరు నాగారం లో బస్సు డిపో మంజూరు కావడంతో ఏజెన్సీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని సీతక్క అన్నారు. సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ను కలిసి మంత్రి సీతక్క , ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల నూతన మండలం మల్లంపల్లిని సాధించారు. పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా ములుగు నియోజకవర్గానికి నిధులవరద పారిస్తున్నారు.

# పర్యాటకానికి కొత్తహంగులు

## జల పర్యాటకం, సాహస క్రీడలకు ప్రాధాన్యం

### హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి జూపల్లి

### జెట్ స్కి పై హుస్సేన్ సాగర్ లో విహరించిన మంత్రి



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు జల పర్యాటకం, సాహస క్రీడలకు సరికొత్త రూపు సంతరించుకునే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జల పర్యాటకం అభివృద్ధిలో భాగంగా హుస్సేన్ సాగర్ లో అమరావతి బోటింగ్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ ను మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి జెట్ స్కి పై హుస్సేన్ సాగర్ లో కాసేపు విహరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ...రాష్ట్రంలోని అందమైన పర్యాటక ప్రాంతాలు, పురాతన, చారిత్రాత్మక ప్రాంతాలతో పాటు టెంపుల్ టూరిజం, జల, సాహస క్రీడల టూరిజానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవలి కాలంలో వాటర్ స్పోర్ట్స్ విపరీతమైన ప్రజాదరణ పొందుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో జల పర్యాటకాన్ని ప్రోత్సహించడంతోపాటు జల విహార అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటివనరులను పరిశీలించి పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించే పని ఉన్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రాముఖ్యత వచ్చేలా కృష్ణా నది పరిహాక ప్రాంతంలోని సోమశిల బ్యాక్ వాటర్స్, నాగార్జున సాగర్, ఇతర రిజర్వాయర్లు, హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్, తదితర ప్రాంతాలను తీర్చిదిద్దితే రాష్ట్రంలో జల పర్యాటక రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పర్యాటక అభివృద్ధి వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని తెలిపారు. హుస్సేన్ సాగర్ ను మంచి నీటి సరస్సుగా మారుస్తామని గత పాలకులు ప్రగాల్భాలు పలికారని, కానీ అవి నీటిమూటలుగానే మారాయని అన్నారు. హుస్సేన్ సాగర్ ను నీటిని శుద్ధి చేసి పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పర్యాటక రంగాన్ని కూడా గత పదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మెనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని, తదితరులు పాల్గొన్నారు.


# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా అయిపోలే.. మళ్ళీ భూకంపం వస్తుందంటూ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**రిక్టర్ స్కేలుపై.. రికార్డు**

తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. ఈ రోజు ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురై, ఇళ్ల నుంచి పరుగులు తీశారు. తెలంగాణలోని ముగులు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది. 55 ఏళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఈ స్థాయిలో భూకంపం వచ్చిందని హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్ ఎన్‌జీఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. భూకంప కేంద్రం నుంచి 225 కిలో మీటర్ల పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, జగ్గయ్యపేట, ఏలూరు, నందిగామ సహా పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్ జిల్లాల పరిధిలో భూమి కంపించింది. హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, చింతకాని, చర్ల, ఇల్లెందు, నాగులవంచ ప్రాంతాల్లో భూమి కంపించింది. ఉమ్మడి ఖమ్మం




జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు భూ ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. మరోవైపు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ లోనూ భూమి కంపించినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలోని సిర్వంచ, అహేరి, గడ్చిరోలి, చంద్రాపూర్‌లో భూప్రకంపనలు వచ్చాయి. ఛత్తీస్గడ్‌లోని సుకుమా, బీజాపూర్ లోనూ భూమి కంపించింది.

**ఎలాంటి నష్టం జరగలేదు- అర్వింద్ కుమార్**

ములుగు సమీపంలో ఉదయం వచ్చిన భూకంపంతో ఎలాంటి నష్టం జరగలేదని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తెలిపారు. భూకంపంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి సమీప ప్రాంతంలోని ములుగు వద్ద 5.3 తీవ్రతతో ఉదయం ఉదయం 7.27 నిమిషాలకు భూకంపం వచ్చిందని అన్నారు. ఢిల్లీలోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీని సంప్రదించినట్లు తెలిపారు. 40 కిలోమీటర్ల లోతులో భూమిలో ప్రకంపనలు వచ్చాయని, ఎక్కువ లోతులో ఉండండంతో తీవ్రత తక్కువగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు ఎలాంటి నష్టం జరగలేదన్న అర్వింద్ కుమార్ ప్రకంపనల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని తెలిపారు. ములుగు పరిసర జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మాట్లాడి పరిస్థితులను ఆరా తీస్తున్నామని అందరినీ అప్రమత్తం చేసినట్లు చెప్పారు.

### కొద్ది రోజుల్లో మళ్ళీ వచ్చే అవకాశం

**ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త హెచ్చరికలు**

తెలుగు రాష్ట్రాల్లో త్వరలో మరోసారి భూ ప్రకంపనలకు అవకాశం ఉందని ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త డా.శేఖర్ హెచ్చరించారు. అయితే బుధవారం ఉదయం వచ్చిన ప్రకంపనలతో పోలిస్తే తక్కువ తీవ్రతతో ఈ ప్రకంపనలు ఉంటాయన్నారు. పాత భవనాలు, పగుళ్లు గల నిర్మాణాలను ఖాళీ చేయడం మేలని సూచించారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో భూకంపం వచ్చిందన్నారు. రిక్టర్ స్కేలుపై 6 లోపు ప్రమాదాలు జరగవని, మన దగ్గర ఈ ముప్పు లేదని శేఖర్ తెలిపారు. ప్రస్తుతం వచ్చిన భూకంపం తీవ్రత 5.3 గా ఉందని , ఇక రాబోయే రోజులు అంత తీవ్రత ఉందని చెప్పారు.. ఇక హైదరాబాద్ జోన్ 2 పరిధిలో ఉండటంతో భూ కంప ప్రభావం చాలా స్వల్పంగా మాత్రమే ఉంటుందన్నారు.

# భగ భగ మండుతూ భూమిని తాకిన గ్రహశకలం



**మహా:** అంతరిక్షంలో భూమివైపుకు దూసుకొస్తున్న గ్రహశకలాన్ని శాస్త్రవేత్తలు చివరిక్షణంలో గుర్తించారు. దాని సైజును, ఎక్కడ పడుతుందనే లెక్కలు కడుతుండగానే ఆ గ్రహశకలం భూమిని తాకింది. 70 సెంటీ మీటర్ల వ్యాసార్థం గల ఈ గ్రహశకలం గుర్తించిన 12 గంటల్లోనే అత్యంత వేగంగా దూసుకొచ్చి భూమిపై పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ గ్రహశకలం చిన్నది కావడం, రష్యాలోని మారుమూల ప్రాంతంలో పడడంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదని శాస్త్రవేత్తలు తెలిపారు. ఆకాశంలో నిప్పులు చిమ్ముతూ దూసుకొచ్చిన ఈ గ్రహశకలాన్ని చూసి రష్యాలోని యకుతియా ప్రాంతంలోని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రష్యా కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఈ గ్రహశకలం భూమిని తాకింది. భూ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత గ్రహశకలానికి నిప్పంటుకుంది. భగభగ మండుతూ ముక్కలుగా విడిపోయి భూమిపై పడింది. యకుతియా ప్రాంతం భూమిపై అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో ఒకటి. మంగళవారం రాత్రి కూడా అక్కడ మైనస్ 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, ఈ ఘటనతో భూమి సమీపంలో అంతరిక్షంలో తిరుగుతున్న శకలాల (నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్స్) పైన ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు.

# మరో రెండు ఆర్టీసీ డిపోలు

- పెద్దపల్లి, ములుగులో ఏర్పాటు
- రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మహా:** ఆర్టీసి చరిత్రలో తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి రెండు నూతన ఆర్టీసీ డిపోలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వీటిని మంజూరుచేసుకున్నామని, 15 సంవత్సరాలుగా నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలో తీసుకుపోతున్నామన్నారు. నూతన ఉద్యోగ నియామకాలు, నూతన బస్సుల కొనుగోలు, ఆర్టీసీ సంస్కరణలు, కార్మికుల సంక్షేమం ప్రజల సౌకర్యార్థం పెద్దపల్లితో పాటు ములుగు జిల్లా లోని ఏటూరు నాగారంలో రెండు నూతన ఆర్టీసీ బస్సు డిపోలు ఏర్పాటు చేస్తున్నామని, వీటికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేశామన్నారు. ములుగు ఆర్టీసీ డిపోకు సంబంధించి మంత్రి సీతక్కకు, పెద్దపల్లి ఆర్టీసీ డిపో సంబంధించి మంత్రి శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు కు ఆర్డర్లు అందించామన్నారు.

# అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరండి

## కెనడా ప్రధానికి ట్రంప్ చురకలు

**మహా:** వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేస్తారా? లేదంటే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరుతారా? అంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోకు అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చురకలు అంటించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్టు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. దీంతో కలవరపాటుకు గురైన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వెంటనే అమెరికాలో వాలిపోయి ట్రంప్‌కు చెందిన మార్ఎలాగో రిసార్ట్‌లో ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడం చేయాలని, లేదంటే సుంకాలు పెంచాల్సి



వస్తుందని ఈ సందర్భంగా ట్రూడోను ట్రంప్ హెచ్చరించారు. అంతేకాదు, ఈ విషయంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని చురక అంటించారు. కాగా, ఈ భేటీపై ట్రంప్ స్పందిస్తూ.. చర్చలు ఫలవంతమైనట్టు చెప్పారు.



# నిఖార్సైన హైదరాబాదీ రోశయ్యే

## నగరంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

### వర్ధంతి సభలో సీఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్, మహా:** ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత రోశయ్య నిఖార్సైన హైదరాబాదీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో ఆయన విగ్రహం లేకపోవడం పెద్ద లోటని చెప్పారు. నగరంలో రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో బుధవారం నిర్వహించిన రోశయ్య మూడో వర్ధంతి సభలో పాల్గొన్న సీఎం.. పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్న సమయంలో తాను, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు రోశయ్య వద్దకు వెళ్లినట్లు చెప్పారు. తెలంగాణ విషయంలో చర్చ సందర్భంగా తాను హైదరాబాదీనే అని చంద్రబాబుతో రోశయ్య అన్నట్లు గుర్తు చేసుకున్నారు.


**'నాకు చీరాలలో ఏమీలేదు..'**

'చూడయ్యా చంద్రబాబు.. నాకు చీరాలలో ఏమీ లేదు.. 50 సంవత్సరాల క్రితమే అక్కడున్నదంతా అమ్ముకొని హైదరాబాద్ వచ్చి అమీర్‌పేట ప్రాంతంలో ఇల్లు కట్టుకున్నా. నేను హైదరాబాద్ వాడినే తప్ప.. నాకు ఆ రాష్ట్రమా..? ఈ రాష్ట్రమా..? అనే తేడాలు లేవు. రెండు ప్రాంతాలు నాకు సమానమే. నేను హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వాడినే' అని రోషయ్య చంద్రబాబుతో చెప్పినట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. ఈరోజు నిఖార్సైన హైదరాబాదీ ఎవరైనా ఉన్నారంటే అది రోషయ్య గారు మాత్రమే అని అన్నారు. అటువంటి రోషయ్యగారి విగ్రహం హైదరాబాద్ నగరంలో లేకపోవటం అనేది లోటన్నారు. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం రోశయ్య గారి విగ్రహం ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు.

**రోశయ్య ఆర్థిక సామర్థ్యం వల్లే..**

రోశయ్య ఆర్థిక సామర్థ్యంతోనే తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఏర్పడిందని సీఎం రేవంత్ కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించాలి.. ప్రభుత్వంలో ఉన్నప్పుడు సమస్యలు పరిష్కరించాలని రోశయ్య సూచించారన్నారు. ట్రబుల్ షూటర్‌గా రోశయ్య కీలక పాత్ర పోషించారు కాబట్టే.. ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ పని ఈజీ అయ్యిందన్నారు. ముఖ్యమంత్రులు ఎవరున్నా.. ప్రభుత్వంలో రోశయ్య నంబర్ 2గా ఉండేవారన్నారు. రోశయ్య ఎప్పుడూ పైనున్న వారిని దాటాలనుకోలేదని అన్నారు. మండలిలో తాను రోశయ్యను ఎదురించి మాట్లాడేవాడిని .. ఆయన తన చాంబర్‌కు పిలిచి సలహాలు,సూచనలు ఇచ్చేవారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు?



**మహా:** పూసపాటి అశోక్ గజపతిరాజు.. రాష్ట్ర మాజీ మంత్రిగా , కేంద్ర మాజీ మంత్రిగా పనిచేసిన ఆయన పేరు రాష్ట్ర రాజకీయాల్లో తెలియని వారుండరు. టీడీపీ లాంటి 40 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీలో గత ఎన్నికల వరకు ఆయనే నంబర్ 2 గా కొనసాగారు. రాజకీయాల్లో అవినీతి మచ్చలేని నాయకులలో ముందు వరుసలో ఉండే పేరు అశోక్ గజపతిది. రాజు నిజాయితీకి , ఆయన మేధస్సుకి గవర్నర్ గిరే సరైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రత్యక్ష రాజకీయాలనుండి తప్పుకున్నారు కాబట్టి గవర్నర్ అయితేనే ఆయనకి సరైన గౌరవం అని భావిస్తున్నారట. ఇటు చంద్రబాబు, అటు ప్రధాని మోడీ అశోకుడికి పట్టం కట్టే విషయంలో ఒకేమాట మీద ఉన్నారట. త్వరలోనే ఇందుకు సంబంధించిన అడుగులు పడుతాయన్న అంచనాలున్నాయి.

# పట్నం నరేందర్‌రెడ్డికి బిగ్ షాక్

## హైకోర్టులో క్వాష్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, మహా:** కొడంగల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి మరో బిగ్ షాక్ తగిలింది. లగచర్ల దాడి ఘటనలో తనకు రిమాండ్ విధించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును పట్నం నరేందర్ రెడ్డి ఆశ్రయించారు. అయితే క్వాష్ పిటిషన్‌పై బుధవారం న్యాయస్థానంలో విచారణ జరిగింది. క్వాష్‌పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. నరేందర్ రెడ్డి బెయిల్ విషయాన్ని పరిశీలించి తీర్పు చెప్పాలని జిల్లా కోర్టును ఆదేశించింది. కాగా, లగచర్ల దాడి ఘటనలో అరస్టయిన నరేందర్ రెడ్డి ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని ఏ-1గా గుర్తించిన అధికారులు గత నెల ఆయన్ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

**నరేందర్‌రెడ్డి ప్రధాన కుట్రదారుడు..**

అయితే, 10 రోజుల క్రితమే పిటిషన్‌పై వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం తాజాగా నరేందర్ రెడ్డి దాఖలు చేసిన్నక్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. అధికారులపై దాడి కేసులో ఏ1గా



ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి ప్రధాన కుట్రదారుడని పోలీసులు, ప్రభుత్వం తరపు న్యాయవాది పల్లె నాగేశ్వర్‌రావు కోర్టుకు తెలిపారు. ఏ2గా ఉన్న భోగమోని సురేష్, ఇతర నిందితులకు ఆర్థికంగా, నైతికంగా సహకరించారని వెల్లడించారు. సురేశ్‌తో దాదాపు 89 సార్లు నరేందర్ రెడ్డి ఫోన్లో మాట్లాడారని ధర్మాసనానికి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే నిందితులు కలెక్టర్ సహా ఇతర అధికారులను హత్య చేయాలనే కుట్రతో దాడి చేశారని కోర్టు విన్నవించారు. దాడికి కుట్రలో నరేందర్ రెడ్డి పాత్ర స్పష్టంగా ఉందని.. అవన్ని దర్యాప్తులో బయడపడతాయని, అప్పటి వరకు కోర్టు ఈ విషయంలో జోక్యం చేసుకోవద్దని కోరారు.

# అరెస్ట్ చేయకుండా.. ఆదేశాలు ఇవ్వండి



**హైదరాబాద్, మహా:** హైకోర్ట్ లో మాజీమంత్రి హరీష్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పిఎస్ లో తన మీద నమోదైన కేసు కొట్టివేయాలని హైకోర్టులో హరీష్ రావు పిటిషన్ దాఖలు చేశారు. సిద్దిపేట నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిసెంబర్ 1న హరీష్‌రావు పై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదుచేశారు. హరీష్‌రావు తన ఫోన్ టాప్ చేయించారని చక్రధర్ ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నేపథ్యంలో హరీష్ రావు తో పాటు మాజీ డిసిపి రాధాకృష్ణన్ రావు పై కేసు నమోదు చేశారు. రాజకీయ కక్షతోనే కేసు నమోదు చేశారని పిటిషన్ లో హరీష్ రావు పేర్కొన్నారు. కేసు కొట్టివేయడంతో పాటు అరెస్టు చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని హరీష్ రావు పిటిషన్ లో కోరారు.






## కేసీఆర్ గారూ..
# శాసనసభకు రండి

**పెద్దపల్లి, మహా:** తన అనుభవంతో సూచనలు ఇచ్చేందుకు కేసీఆర్ ఎందుకు ముందుకు రావడం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యారని తెలిపారు. తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమేనని, దాని కోసమే ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదట ఉద్యమం మొదలైందని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా రాజ్యం.. రాష్ట్రంగా మారిందని వ్యాఖ్యానించారు. ఇవాళ పెద్దపల్లిలో జరిగిన యువవికాసం సభలో ఆయన పాల్గొని గ్రూప్4, సింగరేణి ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలను అందజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలను, సీఎం కప్ ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ గారూ! శాసన సభకు వచ్చి మీ అనుభవాల్ని తెలంగాణ ప్రజలకు పంచండి అంటూ సూచన చేశారు. ఒక ఎకరాతో కోటి రూపాయలు ఎలా సంపాదించవచ్చో ప్రజలకు తెలియజేయండి. ఆ ప్రజాభవన్ నుండే విశ్లేషించండి. ఆయన విద్య... ఆ రహస్యం ఏమిటో ఈ రోజుకూ అంతుచిక్కడం లేదన్నారు. కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ తేలే. రామగుండంకు తేలే. ఆదిలాబాద్ కు తేలే. పదేళ్లు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్సేనని... మేం అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలోనే దిగిపోండని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు తమను ఐదేళ్లు పాలించాలని ఎన్నుకున్నారన్నారు. మేం మంచి పనులు చేస్తుంటే ఆశీర్వదించడానికి ఏమవుతుందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు తమను బెదిరించి పనులు చేయించుకున్నారని సరదాగా వ్యాఖ్యానించారు. తాము పెద్దపల్లికి బస్ డిపో ఇచ్చామన్నారు. రామగుండంకు విమానాశ్రయం కూడా తీసుకు వస్తామన్నారు.

**పదేళ్ళపాలన పోల్చి చూడండి**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనను.. ఏడాది కాంగ్రెస్ పాలనను పోల్చి చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలనపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాల విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసమే అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని, మోదీ సీఎంగా, ప్రధానిగా ఒక ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్ సభకు వచ్చి తన అనుభవాన్ని అందరికీ పంచాలన్నారు. బీసీ కులగణనలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. బీసీ వ్యతిరేకులా



చెప్పాలని నిలదీశారు. ఒక మంచి పని కోసం ప్రభుత్వం ముందుకొచ్చినప్పుడు సహకరించాలన్నారు. బీసీ కులగణనలో పాల్గొనని వారిని సమాజం బహిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**9 వేల మందికి నియామక పత్రాలు**

యువజన వికాస విజయోత్సవ సభలో 9వేల మంది నిరుద్యోగులకు నియామకపు పత్రాలు సీఎం అందించారు. 500మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్ 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందించే కార్యక్రమం ప్రారంభించారు. స్కిల్ యూనివర్శిటీకి ఏడు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాల జోరు
### ఎకోటూరిజం ప్రాజెక్టు ప్రారంభం
### ఎలక్ట్రికల్ వాహనంలో సందర్శించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అదే విధంగా అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి శంకుస్థాపన చేశారు.

**బొటానికల్ గార్డెన్‌లో ఎకో టూరిజం**

కొత్తగూడెం, పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను వర్చువల్‌గా సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ విజయలక్ష్మి, కోదండరెడ్డి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బొటానికల్ గార్డెన్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బొటానికల్ గార్డెన్‌ను సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను సీఎం పలకరించి కరచాలనం చేశారు. దేశంలో తొలిసారిగా సందర్శకులు, విద్యార్థులను ఆకర్షించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన పర్యావరణహిత వృక్ష పరిచయ క్షేత్రంలో 75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు చేశారు. ఈ వృక్ష పరిచయ క్షేత్రంలో సీతాకోక చిలుక వనం, బతుకమ్మ వనం, నౌక వనం, రంగు రంగుల ఆకుల వనం, సూచిక వనం థీమ్ పార్కులు ఆకట్టుకున్నాయి.

**ఎలక్ట్రికల్ వాహనంలో సందర్శించిన సీఎం**

మద్దివనం, సౌందర్య వనం, అక్షర వనం, వంటింటి వనం, పచ్చి ఎరువుల వనం, అల్బా బీట్ వనం, భోజపత్ర వనం థీమ్ పార్కులు చూడముచ్చటగా ఉన్నాయి. మనం నిత్య జీవితంలో మనం ఉపయోగించేవి కావడం ప్రత్యేకత ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్వయంగా వృక్ష పరిచయ క్షేత్రంలో ఎలక్ట్రికల్ వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరగడంతో పాటు వృక్ష పరిచయ క్షేత్రంలో థీమ్ పార్కులు సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు.

## పెద్దపల్లికి వరాల జల్లు

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో యువవికాసం వేడుక సందర్భంగా ఆ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భారీ వరాలు కురిపించారు. పెద్దపల్లిలో రూరల్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్తో పాటు ఎలిగేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఎలిగేడుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ మంజూరు చేశారు. పెద్దపల్లిలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడేషన్. రూ.51 కోట్ల అంచనాలతో పరిపాలనా ఆమోదం లభించింది మంథనిలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.22 కోట్ల అంచనా వ్యయంతో ఉత్తర్వులు జారీ చేశారు.- గుంజపడుగులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు అనుమతి - పెద్దపల్లిలో ఫోర్ లేన్ బై పాస్ రోడ్డుతో పాటు దాదాపు రూ.352 కోట్లతో ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, రూ.10 కోట్ల అంచనాతో సబ్ స్టేషన్ల పనులు, రామగుండంలో నర్సింగ్ కాలేజీని ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం ప్రారంభించారు.

## రెండు థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిర్మిస్తాం
### 11 నెలల కాలంలోనే 64 వేల కోట్లు బ్యాంకులకు వడ్డీలు కట్టాం
### మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్ప చేసింది
### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**రామగుండం, జైపూర్** రెండు ప్రాంతాల్లో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన యువ వికాసం సభలో ఆయన ప్రసంగించారు. ''రామగుండంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు మూలన పడితే పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ప్రాంత ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన రామగుండం థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్మించాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ విద్యుత్ ప్రాజెక్టులకు భూమి పూజ చేస్తాం. సింగరేణి, జెన్కో సంయుక్తంగా రామగుండంలో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయడం లేదు, మేం ధర్నాలు చేస్తాం అంటూ సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నాయకత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తోంది. వాళ్ల తప్పుడు ప్రచారంతో మేము చేసిన పనులు ప్రచారం చేయక తప్పడం లేదు. ఆనాటి యూపీఏ ప్రభుత్వం తెచ్చిన ఉపాధి పనులను 10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్ప అభివృద్ధిగా చెప్పుకుంది. స్మశాన వాటిక ప్రారంభించి దండ వేసి, ధాన్యం కొనుగోలు కేంద్రం రిబ్బన్ కట్ చేసి ఇదే అభివృద్ధి అని పది సంవత్సరాలు బీఆర్ఎస్ పాలించింది. 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ నాయకులు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని సుమారు ఎనిమిది లక్షల కోట్ల మేరకు అప్పులు చేశారు. ఆ అప్పులకు మేము 11 నెలల కాలంలోనే 64 వేల కోట్లు బ్యాంకులకు వడ్డీలు కట్టాం. వడ్డీలు కట్టం అంటే కుదరదు. వచ్చే నిధులను ముందుగానే బ్యాంకులు కట్ చేసుకుంటాయి. ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్,



200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నధాన్యం సాగు చేసిన వారికి క్వింటాకు 500 రూపాయల బోనస్, వేలాది ఉద్యోగాల కల్పన వంటి పనులు చేసుకుంటూ ముందుకు పోతున్నాం. మేం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలోనే 56 వేల మందికి ఉద్యోగాలు అందించాం. చరిత్రలోనే ఇది ఒక రికార్డు. యువత సాంకేతికంగా బలంగా ఉండాలన్న లక్ష్యంతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ప్రారంభించాం. సింగరేణి కార్మికులకు ప్రమాదం జరిగితే ఆదుకునేందుకు కోటి రూపాయల బీమాను అందుబాటులోకి తెచ్చాం. లక్ష కోట్లకు పైగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన మేడిగడ్డ, అన్నారం కుంగిపోయాయి. కాళేశ్వరం లేకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ, కడెం, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి చేసి ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని'' భట్టి విక్రమార్క అన్నారు.

## కేసీఆర్‌కు బిగ్ షాక్..

(మొదటిపేజీ తరువాయి)

రూ.500 కోట్ల విలువైన భూమిని రూ.5 కోట్లకు కేటాయించారని, గజం రూ.100 చొప్పున కేటాయింపు జరిపినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేగాక ప్రతివాదిగా ఉన్న కేసీఆర్ 2022 నుంచి ఇంతవరకు కౌంటర్ దాఖలు చేయలేదని హైకోర్టుకు తెలిపారు. ఈ కేసులో జర్నలిస్టులు, అధికారులకు భూ కేటాయింపులపై సుప్రీంకోర్టు గత నెల 25న ఇచ్చిన తీర్పును పిటిషనర్ కోట్ చేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్ లో ప్రతివాదిగా ఉన్న మాజీ కేసీఆర్ తో పాటు ప్రభుత్వం కూడా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు



జారీ చేసింది. కౌంటర్ దాఖలుకు మూడు వారాల సమయం ఇస్తున్నట్లు తెలిపింది. అలాగే ఈ కేసులో తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది.

## కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ తల్లి రూపాన్ని మారుస్తారా
### అధికారం ఎవరికీ శాశ్వతం కాదు
### మీడియా సమావేశంలో కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్, మహా:** కేసీఆర్ పై కోపంతో తెలంగాణ తల్లి రూపాన్ని మారుస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. మూర్తీభవించిన స్త్రీగా తెలంగాణ తల్లిని కేసీఆర్ రూపొందించారన్నారు. కేసీఆర్ చేసిన అద్భుతమైన పనుల గురించి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అన్నారు. ఇందిరాగాంధీ ప్రతిష్ఠించిన భరతమాత రూపాన్ని వాజ్‌పేయీ అధికారంలోకి రాగానే మార్చలేదని చెప్పారు. అలాగే దేశంలో అధికార మార్పిడి జరిగినా ఇలాంటి పనులు ఎవరు చేయలేదని, కానీ తెలంగాణ ముఖ్యమంత్రి తెలుగుతల్లి విగ్రహ రూపం మారుస్తున్నారని మండిపడ్డారు. 'కన్నడమాత విగ్రహం రూపు మారలేదు. కానీ, ఈ ముఖ్యమంత్రి..



కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నాలుగేళ్ల తర్వాత రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టిన స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం. అధికారం ఉందని సాయుధ బలగాల నడుమ మీ నాటకాలు కొంతకాలం సాగుతాయి. కానీ, ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భూకంపానికి కాళేశ్వరం ప్రాజెక్టూ ఓ కారణం
### సీనియర్ సైంటిస్ట్ బీవీ సుబ్బారావు

**హైదరాబాద్, మహా:** కాళేశ్వరం ప్రాజెక్టు సైతం భూకంపానికి కారణంగా సీనియర్ భూగర్భ శాస్త్రవేత్త బీవీ సుబ్బారావు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వాటర్ స్టోర్ చేయటం వల్ల ఒత్తిడి పెరిగి ఇటువంటివి జరుగుతాయని అంటున్నారు. డిజాస్టర్‌కు అనుకూలంగా ఉండే ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టకూడదని.. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ప్రాంతం మొత్తం డిజాస్టర్‌కు అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. ఈ విషయాన్ని కేంద్రం సైతం వెల్లడించిందని చెబుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా భూమిలో నీరు బాగా పెరిగిందన్నారు. ఎప్పుడైతే ఇలా నీరు పెరుగుతుందో.. భూమిలో ఫలకాల కదలికలు తేలిక అవుతాయని అన్నారు. వీటి ద్వారా భూకంపాలు వచ్చే ఛాన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. భూకంపకేంద్రంగా చెబుతున్న ములుగు జిల్లా మేడారం ప్రాంతంలో ఈ ఏడాది ఆగస్టు 31న టోర్నడో



తరహా గాలి దుమారం చెలరేగి అరణ్యంలో సుమారు 60 వేల చెట్లు కూలిపోయాయి. ఇదే ప్రాంతం కేంద్రంగా ఇప్పుడు భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఇక్కడికి సమీపంలోనే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కీలకమైన మేడిగడ్డ బ్యారేజ్‌ను నిర్మించారు. సైంటిస్టు సుబ్బారావు వ్యాఖ్యల నేపథ్యంలో ఇప్పుడివన్నీ చర్చనీయాంశంగా మారాయి.

## మహారాష్ట్ర కొత్త సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్
### నేడే ప్రమాణం

**మహా:** మహారాష్ట్ర సీఎం గా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్‌నే ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. బుధవారం ఉదయం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. గురువారం ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించారు. సీఎంతోపాటు ఇద్దరు ఉపముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశారు. అజిత్ పవార్‌తోపాటు ఏక్‌నాథ్ షిండే



డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. షిండేకు మరిన్ని కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## ఈ నెల 8న వార్షిక ప్రగతి నివేదిక
### విడుదల చేయనున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలోని గ్రామాల అభివృకి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ తొలి ఏడాదిలోనే వడివడిగా ప్రయాణం ప్రారంభించింది. ఓ వైపు పంచాయతీ వ్యవస్థను గాడిలో పెడుతూనే... మరో వైపు పల్లెల అభివృద్ధి కోసం వినూత్న పథకాలను అమలు పరుస్తోంది. మంత్రి సీతక్క పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై తనదైన ముద్ర వేశారు. సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యంగా అధికారులు, సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్నారు. వరుస సమీక్షలతో పాటు ప్రజల భాగస్వామ్యం పెంచే చర్యలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వాల పునరుజ్జీవనం కోసం పటిష్ఠ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సర్పంచ్ లు, పంచాయతీల అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, స్వతంత్రతను కాపాడే దిశలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మార్పునకు నాంది పలికేలా, సంస్కరణలకు స్వాగతం పలికేలా పలు కీలక బిల్లుల రూపకల్పన చేస్తున్నారు. ఈ నెల 8 న వార్షిక ప్రగతి నివేదికను మంత్రి సీతక్క విడుదల చేయనున్నారు.



## ఒక్కటైనా చైతూ-శోభిత
### కమనీయంగా కల్యాణం


**మహా:** అక్కినేని నాగచైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల ఒక్కటయ్యారు. ఈరోజు రాత్రి 8.15 నిమిషాలకు అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకి అక్కినేని, ధూళిపాళ కుటుంబ సభ్యులతో పాటు సినీ రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి, టీ సుబ్బరామి రెడ్డి, చాముండేశ్వరినాథ్, రానా దగ్గుబాటి,సుహాసిని, అడవి శేష్, కళ్యాణ్ కృష్ణ, అల్లు అరవింద్ దంపతులు, కీరవాణి, దర్శకుడు శశికిరణ్ తిక్క, అశోక్ గల్లా, దర్శకుడు చందు మొండేటి తదితరులు పెళ్ళికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.



# మానవ తప్పిదాలతో భూ ప్రకంపనలు

భూకంపాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అసలు ప్రతి ఏడాది భూకంపాలు ఎందుకు వస్తాయి..? దీనికి కారణం ఏమిటి..? భూకంపం కలిగించే కదలికలు ఎలా ఏర్పడతాయంటే ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 20 వేలకు పైగా భూకంప ప్రకంపనలు నమోదవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రకంపనలు చాలా వరకు బయటకు రావు. ఇవి చాలా తేలికపాటివి. ఇవి సీస్మోగ్రాఫ్‌లో కూడా నమోదు కావు. అయితే బుధవారం తెల్లవారుజామున తెలుగురాష్ట్రాలతో పాటు మహారాష్ట్రలోని పలుప్రాంతాల్లో కూడా భూప్రకంపనలు ఆందోళన కలిగించాయి. ములుగు జిల్లాలోని మేడారానికి ఉత్తర దిశలో భూకంప కేంద్రం నమోదైంది. భూమి లోపల 40 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం నమోదైంది. తెలంగాణ రీజన్‌లో 5.3 భూకంప తీవ్రత అనేది అరుదు. గతంలో 1969లో భద్రాచలంలో ఇదే తీవ్రతతో భూకంపం సంభవించింది. అటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో కూడా భూకంపం సంభవించింది. ఇటీవల ములుగులో చెట్లు కూలిన సంఘటన ఆశ్చర్యం కలిగించింది. ఇపుడు మరో వైపరీత్యసంకేతం కనబడుతోంది. సాధారణంగా భూకంపాలు ఎలా సంభవిస్తాయంటే..

భూమి నాలుగు పొరలతో నిర్మితమై ఉంటుంది. ఈ నాలుగు పొరలు ఇన్నర్ కోర్, ఔటర్ కోర్, మాంటిల్, క్రస్ట్‌గా ఉంటాయి. క్రస్ట్, ఎగువ మాంటిల్ కోర్‌ను లిథోస్పియర్ అంటారు. ఈ 50 కి.మీ మందపాటి పొర అనేక భాగాలుగా విభజించబడి ఉంటుంది. వీటిని టెక్టోనిక్ ప్లేట్లు అని కూడా అంటారు. భూమి లోపల 7 ప్లేట్లు ఉన్నాయి. అవి తిరుగుతూ ఉంటాయి. ఈ పలకలు చాలా బలంగా కదిలినప్పుడు.. మనకు భూప్రకంపనలు వస్తాయి. భూకంపాల తీవ్రతను రిక్టర్ స్కేల్ ఆధారంగా కొలుస్తున్న విషయం తెలిసిందే. దీనిని రిక్టర్ మాగ్నిట్యూడ్ టెస్ట్ స్కేల్ అని కూడా అంటారు. భూకంపాలను రిక్టర్ స్కేలుపై 1 నుంచి 9 వరకు కొలుస్తారు. ఇది భూకంపం కేంద్రం నుంచి కొలుస్తారు. భూకంపం సంభవించినప్పుడు.. ఆ సమయంలో భూమి లోపల నుంచి విడుదలయ్యే శక్తి తీవ్రతను లెక్కించి భూకంపాన్ని కొలుస్తారు. ప్లేట్ల కదలిక కారణంగా భూగర్భ శక్తి విడుదలయ్యే ప్రదేశానికి కొంచెం దిగువన భూకంప కేంద్రం ఉంటుంది. భూప్రకంపనలు ఎక్కువగా ఉండే ప్రదేశం ఇదే. ఈ కంపనం ఫ్రీక్వెన్సీ ఎంత దూరం ఉంటే..దాని ప్రభావం తగ్గుతూ ఉంటుంది. రిక్టర్ స్కేల్‌పై 7 లేదా అంతకంటే ఎక్కువ తీవ్రత ఉంటే.. భూకంపం సంభవించిన 40 కిలోమీటర్ల పరిధిలో ప్రకంపనలు సంభవిస్తాయి. అయితే భూకంపాలు రావడానికి మానవ తప్పిదాలు కూడా ఒక కారణం అంటున్నారు శాస్త్రవేత్తలు. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం, భూగర్భ జలాన్ని అధిక మొత్తంలో దుర్వినియోగం చేయడం. అడవుల్లో చెట్లను నరికివేయడం వంటి వాటి వల్ల కూడా భూకంపాలు సంభవించే అవకాశం ఉంది. పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో ఉన్న వందలాది ఘనపు మైళ్ల నీటి ఒత్తిడి భూమిపై పడడం వల్ల భూగర్భంలో మార్పులు జరిగి భూమి కంపిస్తుంది. భూమి తన చుట్టూ తాను తిరుగుతున్న సమయంలో భూమి అంతర్గత పొరల్లో సర్దుబాట్ల ఫలితమే ఈ ప్రకంపనలు జరగడానికి కారణమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. తాజా ప్రకంపనలు తెలుగురాష్ట్రాల్లో, ప్రధానంగా ఏజెన్సీలో ఆందోళన కలిగిస్తున్నాయి.





## పంచాయతీ రాజ్ శాఖపై

# మంత్రి సీతక్క ముద్ర





పంచాయతీరాజ్ శాఖపై మంత్రి సీతక్క ముద్ర స్పష్టంగా కనబడుతోంది. సమగ్ర గ్రామాభివృద్దే లక్ష్యంగా పడిన అడుగులు తొలి ఏడాదిలో మార్పును స్పష్టంగా చూపాయి. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమన్న జాతి పిత మహాత్మా గాంధీ గారి ఆలోచనలకు అనుగుణంగా గ్రామ స్వరాజ్యం కోసం ప్రజా ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ తొలి ఏడాదిలోనే వడి వడిగా ప్రయాణం ప్రారంభించింది. ఓ వైపు పంచాయతీ వ్యవస్థను గాడిలో పెడుతూనే... మరో వైపు పల్లెల అభివృద్ధి కోసం వినూత్న పథకాలను అమలు పరుస్తోంది. బీఆర్ఎస్ గత ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలను నామమాత్రంగా మార్చింది. నిధులు, విధులు, నిర్ణయాధికారం లేకుండా చేసి పంచాయతీలను నిర్వీర్యం చేసారు. గ్రామ జ్యోతి, మన ఊరుమన ప్రణాళిక ల పేరుతో తిరిగి అధికారాలను కేంద్రీకరణ చేసారు. పంచాయతీల సొంత నిధులను, కేంద్ర గ్రాంట్లను గ్రామ అభివృద్ధి కోసం వెచ్చించకుండా సర్పంచ్ లపై ఎన్నో రకాల ఆంక్షలు విధించింది. కేంద్ర నిధులను ఇతర అవసరాలకు మళ్లించింది. పంచాయతీ ఖాతాల నుంచి నిధులను సర్పంచ్ కు కనీసం సమాచారం లేకుండా.. పాల కమండలికి తెలియకుండా పక్క దారి పట్టించింది. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఇవ్వాల్సిన నిధుల్లో కోతలు విధించింది. బీఆర్ఎస్ హయంలో స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నిధులను రూ.10,170 కోట్లు కేటాయించి.. అందులో రూ.4181 కోట్లను దారి మళ్లించింది. అంటే 42 శాతం గ్రామ పంచాయతీలకు నిధులను సొంత అవసరాలకు గత రాష్ట్ర ప్రభుత్వం మళ్లించింది. గత ప్రభుత్వం కొత్తగా నాలుగు వేల కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసినా ఏలాంటి ఆర్థిక వనరులు కల్పించకపోవడంతో కొత్త పంచాయతీలు ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. స్థానిక ప్రభుత్వాల అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది. ఎలాంటి నిబంధనలు పాటించకుండా మెడ మీద కత్తి పెట్టి సర్పంచ్ లతో పనులు చేయించారు. తప్పని సరి పరిస్థితుల్లో సర్పంచ్ లు అప్పులు చేసి పనులు పూర్తి చేసినా...ఏండ్ల తరబడి బిల్లులు చెల్లించలేదు. పదుల సంఖ్యలో సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టింపులేని తనంతో వ్యవహరించింది. గత ప్రభుత్వం నిర్ణయాలతో పంచాయతీ వ్యవస్థ అస్థ వ్యస్థంగా మారింది. పాత ప్రభుత్వ తీరుతో సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్న గ్రామ పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అధికారంలోకి వచ్చి రాగానే కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రంగంలోకి దిగింది. దాదాపు 2 కోట్ల మంది ప్రజలతో అనుబంధం ఉన్న శాఖ కావడంతో ప్రత్యేక దృష్టి సారించింది. అందులో బాగంగా చరిత్రలో ఎన్నడు లేనంతగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ ను రూ. 29,816 కోట్లను కేటాయించింది. గ్రామ పంచాయతీలకు పాత ప్రభుత్వం బకాయిలను రూ.750 కోట్ల వరకు ఈ ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అయితే స్థానిక ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో కొన్ని ఇబ్బందులు ఎదరవుతున్నాయి. ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు నిలిచిపోయాయి. అయితే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. సర్వే పూర్తి కాగానే....జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచే కసరత్తు కొనసాగుతోంది. అదే సమయంలో గ్రామాల అభివృద్ధి కోసం పలు వినూత్న కార్యక్రమాలు, పథకాలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మంత్రి సీతక్క పంచాయతీ రాజ్, గ్రామీణాబివృద్ధి శాఖపై తనదైద ముద్ర వేసారు. సమగ్ర గ్రామాభివృద్దే లక్ష్యంగా అధికారులు, సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్నారు. వరుస సమీక్షలతో పాటు ప్రజల భాగస్వామ్యం పెంచే చర్యలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వాల పునరుజ్జీవనం కోసం పటిష్ట ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సర్పంచ్ లు, పంచాయతీల అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, స్వతంత్రతను కాపాడే దిశలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మార్పునకు నాంది పలికేలా, సంస్కరణలకు స్వాగతం పలికేలా పలు కీలక బిల్లుల రూపకల్పన జరుగుతోంది. దీంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో తొలి ఏడాదిలో మార్పు విస్పష్టంగా కనిపిస్తోంది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గ్రామాలలో పరిశుభ్రత, పచ్చదనంతో పాటు ప్రజల జీవనోపాది, జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు రెండు సార్లు చేపట్టిన స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమం విజయవంతం అయ్యింది. 1.57 కోట్ల మంది ప్రజలను భాగస్వాములను చేసారు. అన్ని గ్రామాల్లో పారిశుద్య నిర్వహణ తో పాటు రోడ్లు, డ్రెయిన్లు శుభ్రం చేసారు. దోమల నివారణ చర్యలు చేపట్టారు. స్వచ్ఛదనంపచ్చదనం కింద 2.60 కోట్లకు పైగా మొక్కలను నివాస గృహాలకు పంపిణి చేసి నాటించారు. 1.84 లక్షల మల్టీపర్పస్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. రూ.846 కోట్ల ఖర్చుతో రాష్ట్ర వ్యాప్తంగా 26,231 చెరువుల్లో పూడిక తీక పనులు పూర్తి చేసి వాటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టారు. రూ.460 కోట్లు ఖర్చు చేసి ఫీడర్ చానల్స్ పూడికతీతకు సంబంధించి 52,097 పనులు చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతు భూమిని సాగులోకి తెచ్చేందుకు రూ.282.2 కోట్లు ఖర్చు చేసాం. వనమహోత్సవం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో 6.99 కోట్ల మొక్కలను నాటారు. అలాగే రైతుల వ్యక్తిగత భూముల్లో మామిడి, నిమ్మ వంటి పండ్ల తోటల పెంపకం..చెరువు గట్ల వెంట ప్లాంటేషన్లు, ఈత, మలబార్ వేప ప్లాంటేషన్, మల్బరీ తోట ప్లాంటేషన్ల కోసం మొక్కలు నాటారు. మొత్తం 13,063 ఎకరాల్లో పండ్ల మొక్కలను నాటడం ద్వారా 7306 చిన్న సన్నకారు రైతులకు లాభం జరిగింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.20.99 కోట్లను 18,812 మంది లబ్దిదారులకు అందచేయడం జరిగింది. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ తాగు నీటి వ్యవస్థలో 499 ఏఈఈల నియామకం జరిగింది. కొత్తగా వేయి జీపీ భవనాలు, 960 అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వచ్చే నాలుగేళ్ళలో 17 వేల కిలోమీటర్ల మేర పల్లె రోడ్ల ఆధునీకరణ కోసం కార్యచరణ ప్రణాళిక సిద్ధం అవుతోంది. గ్రామీణ రహదారుల కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన రూ.347.64 కోట్ల బిల్లులను చెల్లించడం జరిగింది. ఆదిమ జాతి గిరిజన తెగలు నివసం ఉంటున్న 28 ఆవాసాలకు రూ. 65.85 కోట్లతో చేపట్టిన 66.98 కి.మీ రహదారుల నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. 2800 కి.మీ కొత్త గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం రూ.3789.63 కోట్లతో పనులు కొనసాగుతున్నాయి. గ్రామీణ రహదారుల నిర్వహణ కోసం రూ.1879.57 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేస్తున్నది. రూ. 298.92 కోట్లతో కొత్తగా మిషన్ భగీరథ పనులు చేపట్టారు. గత వేసవిలో ఎలాంటి తాగు నీటి ఎద్దడి లేకుండా విజయవంతంగా మంచి నీటి సరఫరా చేసారు. కర్ణాటకలోని నారాయణ పూర్ డ్యాం నుంచి జూరాల జలాశయానికి 2 టీఎంసీ నీటిని విడుదల చేయించి తాగు నీటి సమస్య లేకుండా చేసింది ప్రభుత్వం. శిల్పారామంలో రూ.9 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేయడంతో పాటు స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు 106 దుకాణాల కేటాయించారు. ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ లు, టూరిస్ట్ ప్లేస్ లో 36 మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసారు. ఏడాది చివరి నాటికి మొత్తం 150 క్యాంటీన్ల ను ప్రారంబించనున్నారు. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పటిష్టత, పంచాయతీల స్వతంత్రతను కాపాడే దిశలో మంత్రి సీతక్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలకు, మరెన్నో వినూత్న పథకాలను అమలు చేస్తోంది. తొలి ఏడాదిలోనే పీఆర్ ఆర్ డీ శాఖ తనదైన మార్పును స్పష్టంగా చూపింది.

- నరేష్

# రేగుపండ్లతో రోగాలు మాయం



**మహా:** రేగుపండ్ల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ రేగుపండ్లు చలికాలంలో విరివిగా లభిస్తాయి. ముఖ్యంగా పల్లెటూర్లలో అధికంగా లభిస్తాయి. వీటి టేస్ట్ కొంచెం తీపిగా, ఇంకొంచెం వగరు, మరికొంచెం పులుపుగా ఉంటాయి. చలికాలంలో ఈ పండ్లు అధికంగా లభ్యమవుతుంటాయి. వీటిని చాలామంది ఇష్టంగా తింటుంటారు. అంతేకాదు.. రేగుపండ్లను చలికాలం సింబల్ గా చూస్తుంటారు. ఎందుకంటే ఈ రేగుపండ్లు చలికాలంలోనే కాస్తాయి కాబట్టి. అయితే, చలికాలంలో రేగుపండ్లను కొంతమంది జలబు లేదా ఇతర సమస్యలు వస్తాయని తినేందుకు ఇష్టపడరు. కానీ, వైద్యులు మాత్రం రేగుపండ్లను చలికాలంలో ఖచ్చితంగా తినాలని సూచిస్తున్నారు. చిన్న పిల్లలు కూడా రేగుపండ్లను తినాలి సూచిస్తున్నారు. కారణమేమంటే.. చిన్నపిల్లలు తరచుగా జబ్బుల బారిన పడుతుంటారు. అందుకు కారణం వాళ్లలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండడం. అందువల్ల రేగుపండ్లను తినాలని వైద్య నిపుణులు ప్రోత్సహిస్తున్నారు. ఇందులో ఎక్కువ మొత్తంలో సీ విటమిన్ ఉండడంతో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతగానో సహకరిస్తుంది. అదేవిధంగా మలబద్ధకంతోపాటు పలు సమస్యలను ఈ రేగు పండ్లు చెక్ పెడుతాయంటా. రేగుపండ్లలో ఇనుము, క్యాల్షియం, పాస్ఫరస్ ఉండడం వల్ల అవి ఎముకలు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయకపడుతాయని వారు చెబుతున్నారు. రేగుపండ్లను తినడవం వల్ల ఆరోగ్యానికి పోషకాలు అధికంగా అందుతాయని వారు వివరిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు రేగుపండ్లు మేలు చేస్తాయని పేర్కొంటున్నారు. వీటితోపాటు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటితోపాటు ఎటువంటి ఇన్ ఫెక్షన్లు దరిచేరకుండా ఎంతగానో సహాయపడుతాయి. జీర్ణవ్యవస్థ మెరుగవుతుందని కూడా వారు చెబుతున్నారు.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4, మహా:** అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటలలో చికిత్స పొందిన వారి కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ లో నియోజకవర్గ పరిధిలోని యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల ప్రజలు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటలలో చికిత్స చేయించుకున్న రోగి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... పేద కుటుంబాల వారికి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స కోసం అయిన ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి పొందవచ్చని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో మహిళా శక్తి ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలకు లబ్ధి చేకూరేలా లక్షల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. చిరు వ్యాపారులకు బ్యాంకు ద్వారా రుణాలు పొందే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు లబ్ధి చేకూరే పథకాలు అందించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరింత మెరుగ్గా ప్రజలకు సేవలు అందించే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీష్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు నీళ్ల భాను, ఆర్డీవో అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, శాఖల అధికారులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, సిఎంఆర్ఎఫ్ చెక్కు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం

**అశ్వారావుపేట, డిసెంబర్ 4, మహా:** అశ్వారావుపేట పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన సెంట్రల్ లైటింగ్, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం పనులు అధికారుల నిర్లక్ష్యం, అనుమానాస్పద నిర్ణయాల కారణంగా ప్రజల ఆశలను నీరుగారుస్తున్నాయి. రోడ్ల విస్తరణలో కొలతల ప్రకారం కట్టడాలను తొలగించాల్సింది పోయి, కొందరి కట్టడాలను మినహాయించి మిగిలిన చోట మాత్రమే పనులు చేయడం వివాదానికి దారితీసింది. డ్రైనేజీ నిర్మాణం కొందరి భవనాల కింద తవ్వడం, పై భాగాన్ని అలాగే వదిలేయడం భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదని అంటున్నారు. ఇక అండర్ పార్కింగ్ ఉన్న భవనాల కింద డ్రైనేజీ నిర్మాణం పూర్తయినా, పై స్లాబ్ తొలగించకపోవడం స్థానికులలో అసహనాన్ని పెంచుతోంది. సత్తుపల్లి రోడ్డులో డ్రైనేజీ పనుల్లో మరింత గందరగోళం వాతావరణం నెలకొన్నది. డ్రైనేజీ మార్గంలో ఉన్న కరెంట్ స్తంభాలను తొలగించకుండా వాటిని మధ్యలో ఉంచి డ్రైనేజీని నిర్మించడం, ఈ పనుల్లో ప్రణాళిక లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అభివృద్ధి పేరుతో చేపట్టిన ఈ పనులు కొందరి ప్రయోజనాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరి స్వార్థంతో పట్టణ సుందరీకరణ కుంటుపడుతోంది. ఈ పనుల్లో సరైన పర్యవేక్షణ లేదంటూ ప్రజలు వాపోతున్నారు.

### ఇలా చేస్తే అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది?

కొలతల ప్రకారం కట్టడాలు తొలగించి, న్యాయసమానంగా పనులు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని, కానీ ఈ తీరుతో నాణ్యమైన అభివృద్ధి సాధ్యమా? అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తమ పనుల్లో మరింత చిత్తశుద్ధి, నాణ్యత, సమగ్రత చూపించకపోతే, ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోవడం ఖాయమంటున్నారు. తక్షణమే పనులపై సమగ్ర పరిశీలన చేసి, లోపాలను సరిదిద్దాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.









## చంద్రుగొండలో స్వల్ప భూకంపం



**అశ్వారావుపేట / చంద్రుగొండ, డిసెంబర్ 4, మహా:** బుధవారం చంద్రుగొండలో రెండు సెకండ్ల పాటు స్వల్ప భూకంపం సంభవించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూమి కంపించడంతో ఒక్కసారిగా ఇళ్ల నుండి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భూకంపం కారణాలను తెలుసుకునేందుకు అధికారులు పరిశోధన చేపట్టారు. ఈ ప్రదేశంలో ఇలాంటి భూకంపాలు గతంలో ఎప్పుడూ సంభవించలేదని స్థానికులు తెలిపారు.

## సీఆర్టీ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి



**మంగపేట, డిసెంబర్ 04, మహా:** సీఆర్ టీ నియమకాల జనరల్ నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలంటూ అదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 'ఐటీడీఏ ద్వారా ప్రతి నోటిఫికేషన్ ఆదివాసులతో భర్తీ చేయాలి. ఐటీడీఏలో చాలా సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్నవారిని బదిలీ చేయాలి. నోటిఫికేషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ షెడ్యూల్ ప్రాంతం ఐదవవ షెడ్యూల్ కీ వ్యతిరేకంగా ఉంది. జీవో 57 ప్రకారం అర్హత కలిగిన ఆదివాసీ అభ్యర్థులతో మాత్రమే ఉద్యోగాలు భర్తీ చేయాలి అని చట్టం చెపుతుంటే డీడీ పోచం మాత్రం చట్టంకి విరుద్ధంగా నోటిఫికేషన్ విడుదల చేశారు. నోటిఫికేషన్ లో అన్ని ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఖాళీ సబ్జెక్టు పోస్టులను భర్తీ చేయాలి. స్కూల్ అసిస్టెంట్లు చెప్పవలసిన చోట ఎస్ జి టి టీచర్లను పెట్టి నడిపిస్తున్నారు. ఆ విధానాన్ని రద్దు చేయాలి. లేకపోతే ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక లక్ష్మణ్, తుడుం దెబ్బ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, నాగార్జున్, వంశీ, రాంబాబు, ఆదినారాయణ పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ చైర్మన్‌ను కలిసిన ప్రభు



**కొత్తగూడెం, డిసెంబర్ 4, మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభు దయాల్ కలిసి పలు విద్యాభివృద్ధి అంశాలకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు. డీఎస్సీ 24 ద్వారా చాలా కాలం తర్వాత, పెద్ద సంఖ్యలో గణనీయంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిన క్రమం లో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ విద్య నూతన పోకడలు, పథకాల గూర్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రాథమిక విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. పరీక్షల నిర్వహణ సంస్కరణలు, పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, భవిష్యత్ నిర్దేశానికి సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ మురళి , ప్రభు దయాల్ సూచనలను పరిగణలో తీసుకుంటామన్నారు. విద్యారంగాభివృద్ధికై ఇదే రీతుల్లో కృషి చేయాలన్నారు.

## అనారోగ్యంతో బీఆర్ఎస్ నేత భాస్కర్ మృతి
### : నివాళులర్పించిన వనమా, రేగా



**కొత్తగూడెం, డిసెంబర్ 4, మహా:** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు మోర భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆయన స్వగృహానికి వెళ్లి భాస్కర్ పార్థివ దేహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేగ కాంతారావు మాట్లాడుతూ.. భాస్కర్ అకాల మరణం బాధాకరమని, పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని, పార్టీకి తీరని లోటు అని అన్నారు. నివాళులర్పించినవారిలో గ్రంథాల మాజీ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్ అంబుల వేణు, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బొందుగల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, అహ్మద్, మసీద్, అరుణ్, గౌస్, సురేందర్, కార్యకర్తలు, నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4, మహా:** లింగంపల్లి గేటు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు కేటాయించాలని మండల నాయకులు అన్నారు. గత ప్రభుత్వంలో మంచాల మండలం నోముల గ్రామ రెవెన్యూ పరిధిలో లింగంపల్లి గేటు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను ఇంతవరకు లబ్ధిదారులకు అందించలేదని, వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలంటూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మండల నాయకులు మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్ రెడ్డిలు వినతిపత్రం ఇచ్చారు. గత ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులను ఎంపిక చేసి వాళ్లకు కేటాయించకపోవడం చాలా దురదృష్టకరన్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ లు గత ఐదు ఆరు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండడంతో శిథిలావ్యస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. పందులకు, విష సర్పాలకు ఆవాసాలుగా మారాయని దుయ్యబట్టారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని, మండల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, మండల నాయకులు, లబ్ధిదారులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ లను కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

## దొంగ అరెస్టు.. 8 బైకులు స్వాధీనం



**కొత్తగూడెం, డిసెంబర్ 4, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బైకుల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ ఎం కరుణాకర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు సీఐ వెల్లడిరచారు. ఈజీ మనీకి అలవాటు పడిన భద్రాచలం పట్టణానికి చెందిన గుమ్మడి రాజు గత కొంతకాలంగా ద్విచక్ర వాహనాలను దొంగిలించి వాటిని విక్రయిస్తూ వచ్చిన డబ్బుతో జల్సా జీవితాన్ని గడుపుతున్నాడు. మంగళవారం రాత్రి కోతగూడెం బస్టాండ్ సెంటర్‌లో పోలీసులు సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా రాజు ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించింది. అతన్ని పోలీసులు ప్రశ్నించగా పొందలేని సమాధానం చెప్పడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. ఇటీవల కాలంలో ఖమ్మంలో రెండు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆరు ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు అంగీకరించాడు. రాజును పోలీసులు అరెస్టు చేసి ఎనిమిది వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ స్పష్టం చేశారు. దొంగను అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ కరుణాకర్, కానిస్టేబుల్ శంకర్, సురేష్, నరేష్‌లను డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి



**మణుగూరు, డిసెంబరు 04, మహా:** ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచి, తగినంత మంది సిబ్బందిని నియమించి, ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం కోసం ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచి, తగినంతమంది సిబ్బందిని నియమించవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా బస్సులను తగ్గించడం వలన, తగినంత మంది సిబ్బందిని నియమించకపోవడం వలన, మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తగినంత బస్సుల సంఖ్య లేకపోవడం వలన అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం లేకుండా పోయిందన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచి, తగినంత మంది సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని, రవాణా సౌకర్యం లేని అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మండల నాయకులు పి. సంజీవరెడ్డి, ఎం. లక్ష్మణ్, కురసం రామకృష్ణ, బొజ్జ,నందు, రాజు, నాగేశ్వరరావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా గురునాథ్ రెడ్డి

- ఎమ్మెల్యే నేతృత్వంలో నూతన కార్యవర్గం
- కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4, మహా:** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా కంబాలపల్లి గురునాథ్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన పలు శాఖల చైర్మన్ లను, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఖాళీ కావడంతో, బుధవారం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేతృత్వంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ గా మంకాల కరుణాకర్, మరో 12 మంది సభ్యులతో పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కమిటీలో పీఏసీఎస్ ఉప్పరగూడ చైర్మన్ పాండురంగారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులను, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతిచందును సభ్యులుగా నియమించారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేతలు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జ్వాలా ట్రస్ట్ కు పురస్కారం




**మంగపేట, డిసెంబర్ 04, మహా:** జనవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మంగపేట వారికి జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం ట్రస్ట్ సభ్యులకు సన్మానం చేశారు. అనంతరం జేవీవీ రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య మాట్లాడారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలను మరెన్నో చేయాలంటూ వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు గొప్ప సమ్మ రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుక్క అడ్డురావడంతో ఆటో బోల్తా

- కూలీలకు తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే



**అశ్వారావుపేట, డిసెంబర్ 4, మహా:** అశ్వారావుపేట మండలంలోని ఆసుపాక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో బుధవారం తిమ్మాపురం వద్ద ప్రమాదానికి గురైంది. మార్గ మధ్యంలో కుక్క రోడ్డుపైకి రావడంతో, దానిని తప్పించిపోయి ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వెంటనే అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆయన ఆదేశించారు.




## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు నిలిపివేయాలి

**ములుగు, మహా:** పొరుగుదేశమైన బంగ్లాదేష్ లో హిందూ సన్యాసులు, హైందవులపై జరుగుతున్న క్రూరమైన దాడులు, నరమేధాన్ని నిలువరింపజేయాలని, వారిని రక్షించాలని ధర్మపరిరక్షణ సమితి జిల్లా నాయకులు గంద్రకోట కుమార్, వాంకుడోతు జ్యోతి భారత ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ములుగులోని ఎస్బీఐ నుంచి ఏరియా ఆస్పత్రి మీదుగా బస్టాండ్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఆకృత్యాలతో భారతదేశం సహకారంతో బంగ్లాదేష్ 1971లో ఏర్పడిందని, అక్కడ 11శాతం హిందు మైనారిటీలు ఉన్నారన్నారు. ఏళ్ల తరబడి హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని నెలల క్రితం రిజర్వేషన్ల పేరుతో అల్లరిమూకలు జరిపిన హింసాత్మక సంఘటనల్లో వందలాది మంది హిందువులు మృతిచెందారన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ చేస్తున్న అరాచకాలను నిలువరింపజేసేలా భారత్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందువుల రక్షణ కోసం పనిచేస్తున్న ఇస్కాన్ లాంటి సంస్థలపై పగబట్టి వారిపక్షాన పోరాడుతున్న ఇస్కాన్ స్వామీజీ కృష్ణ ప్రభుదాస్, శ్యామ్ దాస్ ప్రభులను అక్కడి పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. వారిని వెంటనే విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు, మహిళామూర్తులు, పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి సీఎం రేవంత్

- మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో మరింత అభివృద్ధికి కృషి
- మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్మెట్, డిసెంబర్ 4, మహా:** ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతుల పక్షపాతి అని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడలో నూతనంగా నిర్మిస్తున్న గడ్డి అన్నారం మార్కెట్ నూతన నిర్మాణానికి రూ. 2 వేల కోట్లు కేటాయిసున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గం సీఎం ప్రత్యేకమైన ధన్యవాదలు తెలుపుతూ.. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపు 250 ఎకరాలలో సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ. 2 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఈ మార్కెట్ లో పండ్లు, కూరగాయలు, డైరీ ఉత్పత్తులు ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటించారని తెలిపారు. కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేసినందుకు సీఎంకు రుణపడి ఉంటామన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ ఏర్పాటు చేస్తామని కాలయాపన చేసి రైతులను, వర్తకులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అధునాతన మార్కెట్ నిర్మిస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మార్కెట్ ను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఏకకాలంలో రైత రుణమాఫీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానిదేనని అన్నారు. బీఆర్ఎస్ బొంద పెట్టి సంవత్సరం అయ్యిందని కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని... కేటీఆర్.. హరీశ్ రావు డ్రామా కంపెనీ మొదలు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వీరికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో కర్రుకాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరచారి, డైరెక్టర్లు బండి మధుసూదన్రావు, జైపాల్ రెడ్డి, అంజయ్య, రఘుపతిరెడ్డి, నవరాజ్, గణేష్ నాయక్, నరసింహ, గోవర్ధన్రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీంలతోపాటు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ దొరల పార్టీ - బీజేపీ మతతత్వ పార్టీ

- కాంగ్రెస్ మాత్రం ప్రజల పార్టీ - అర్కాల నర్సారెడ్డి
- తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతోంది
- విజయోత్సవ సంబరాలలో భాగంగా ఆదిలాబాద్ పర్యటన
- కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్



**ఆదిలాబాద్ మహా :** నాటి పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో గడీల పాలన దొరల పాలన నడిచిందని కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసలైన ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజాపాలన విజయోత్సవ సంబరాల ఆదిలాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అర్కాల నర్సారెడ్డి అన్నారు. ఏడాది ప్రజా పాలన విజయోత్సవాల సంబరాల సందర్భంగా ఆదిలాబాద్ లో పర్యటించిన ఆయన పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లడారు. ప్రజలు కోరుకున్న విధంగా వారికి నచ్చే రీతిలో పాలన కొనగిస్తున్నాం కాబట్టే ఇది ప్రజా పాలన అని ఈ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదని కేవలం ఏడాదిలోనే ఇచ్చిన గ్యారెంటీలలో కొన్నింటిని అమలు చేసి ఎన్నికల ముందు చెప్పని ఇంకా ఎన్నో అనేక మంచి పనులు చేసి చూపిందని అన్నారు. కేవలం ఏడాది మాత్రమే గడిచిందని ఇంకా మున్ముందు అన్ని గ్యారెంటీలు గ్యారెంటీగా అమలు చేసి తీరుతుందన్నారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో అధికారంలోకొచ్చిన గులాబీ పార్టీ ఇచ్చిన హామీలన్ని విస్మరించి యువతకు, ప్రజలకు అన్యాయం చేస్తే తమ ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో యువతకు 55,143 ఉద్యోగ నియామకాలిచ్చి యువ వికాసం జరుపుకుంటుందన్నారు. విద్య పై దృష్టి పెట్టిన ప్రభుత్వం పేద విద్యార్థికి కూడా కార్పోరేట్ విద్యనందించే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుందన్నారు.స్కిల్స్ యూనివర్సిటీ , స్పోర్ట్స్ యూనివర్సిటీ లాంటివి నెలకొల్పే విధంగా ప్రభుత్వ కార్యాచరణ కొనసాగుతుందన్నారు. గతంలో ఏదన్నా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ హయాంలోనే అని ఇప్పుడు కూడా అభివృద్ధి జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షకోట్ల ప్రజాధనం దుర్వినియోగమయ్యిందన్నారు. సాగుకు చుక్కనీరు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే గతంలో కంటే కూడా ఎన్నోరెట్లు మెరుగైన ఫలితాలు చూసామన్నారు. సన్నవడ్ల సాగును పెంచాలన్న ఉద్దేశంతో వరికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రేషన్ పై దొడ్డు బియ్యమిచ్చిన గత సర్కార్ ప్రజలు అవి తింటున్నారా లేదా అని చూడలేదన్నారు. కాని తమ ప్రభుత్వం ఇటు ప్రజలకు సన్న బియ్యం అందించడంతో పాటు సన్నవడ్లు పండించే రైతులను కూడా ప్రోత్సహిస్తుందన్నారు.ఇక మూడు దఫాలుగా 23 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గత పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో కాని కేంద్రంలోని బీజేపీ పాలనలో కాని ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కేవలం మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ఓట్లేయించుకొని పబ్బం గడుపుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. బీఆర్ ఎస్ దొరల పార్టీ బీజేపీ మతతత్వ పార్టీ అని ఈ రెండు పార్టీల వల్ల ప్రజలకు గతంలో ఒరిగిందేమీలేదని భవిష్యత్తులో కూడా ఒరిగేదేమీ ఉండదని అన్నారు. రైతులకు సంక్రాంతికి ఎకరానికి 15వేల రైతు భరోసా వడ్లకు 500 రూపాయల బోనస్ తో ప్రభుత్వం డబుల్ ధమాకా అందిస్తుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు,లోక ప్రవీణ్ రెడ్డి,ఐ. ఎన్. టి. యూ. సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్,ఎన్. ఎస్. యూ. ఐ జిల్లా అధ్యక్షులు రంగినేని శాంతన్ రావు,కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్,బండారి సతీష్, సంద నర్సింగ్,ఇమ్రాన్,మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్,ఆదిలాబాద్ రూరల్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్చెట్టి నాగన్న,జైనథ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల శ్రీనివాస్,నాయకులు బూర్ల శంకరయ్య,దాసరి ఆశన్న,మునిగేల విట్టల్,సింగిరెడ్డి రామ్ రెడ్డి, అడ్డి రూకేష్ రెడ్డి,మల్లయ్య,రాజేశ్వర్, బోనగిరి సంటన్న,మామిల్ల భూమయ్య, తమ్మల చందు,రావుల సోమన్న,శ్రవణ్ నాయక్, చిలుకూరి సతీష్, కొండూరి రవి, షేక్ మన్సూర్,మొహమ్మద్ రఫీక్,ఎల్మ రామ్ రెడ్డి,డేరా కృష్ణ రెడ్డి,బాసా సంతోష్,వెంకన్న, రాములు,రఘు రామ్,దత్తు, రాజేశ్వర్,అశోక్,సత్యనారాయణ,నరిగి ఆశన్న యాదవ్,రాందాస్,రమేష్,అంజద్ ఖాన్,అల్లాబకష్,మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ ,గంగమణి,ఉమ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో
# ప్రజాపాలన విజయోత్సవ సంబురాలు

### ముఖ్య అతిథిగా హాజరైన అసెంబ్లీ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అర్కాల నర్సారెడ్డి

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ లో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రజా పాలనకు ఏడాది పూర్తి కావడంతో ప్రభుత్వం ఈ ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ కు విచ్చేసిన విజయోత్సవ సంబరాల అసెంబ్లీ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అర్కాల నర్సారెడ్డి పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రజా సేవాభవన్ కొచ్చిన అర్కాల నర్సారెడ్డికి స్థానిక కాంగ్రెస్ శ్రేణుల నుండి ఘన స్వాగతం లభించింది.పుష్ప గుచ్చాలు శాలువాలతో నేతలు ఆయనను సత్కరించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రజా సేవాభవన్ లో కేక్ కట్ చేసి ఏడాది పాలన సంబరాలు జరుపుకున్నారు. తర్వాత క్యాంపు కార్యాలయ ఆవరణలో ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. అనంతరం పెద్ద



ఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వానికి జైకొడుతూ ర్యాలీ చేపట్టారు.ఈ సంబరాలలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,లోక ప్రవీణ్ రెడ్డి,ఐ. ఎన్. టి. యూ. సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్,ఎన్. ఎస్. యూ. ఐ జిల్లా అధ్యక్షులు రంగినేని శాంతన్ రావు,కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, బండారి సతీష్, సంద నర్సింగ్,ఇమ్రాన్,మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్,ఆదిలాబాద్ రూరల్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్చెట్టి నాగన్న,జైనథ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల శ్రీనివాస్,నాయకులు బూర్ల శంకరయ్య,దాసరి ఆశన్న,మునిగేల విట్టల్,సింగిరెడ్డి రామ్ రెడ్డి, అడ్డి రూకేష్ రెడ్డి,మల్లయ్య, రాజేశ్వర్, బోనగిరి సంటన్న,మామిల్ల భూమయ్య, తమ్మల చందు,రావుల సోమన్న,శ్రవణ్ నాయక్, చిలుకూరి సతీష్, కొండూరి రవి, షేక్ మన్సూర్,మొహమ్మద్ రఫీక్,ఎల్మ రామ్ రెడ్డి,డేరా కృష్ణ రెడ్డి,బాసా సంతోష్,వెంకన్న, రాములు,రఘు రామ్,దత్తు, రాజేశ్వర్,అశోక్,సత్యనారాయణ,నరిగి ఆశన్న యాదవ్, రాందాస్,రమేష్,అంజద్ ఖాన్,అల్లాబకష్,మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ,గంగమణి,ఉమ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు
# చేప పిల్లల పెంపకం

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్, మహా ;** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకేపీ ) కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ క్షేత్రంలో చేప పిల్లల పెంపకం చేపడుతోందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం తరోడ గ్రామంలోని సమాఖ్య సమీకృత వ్యవసాయ క్షేత్రములో జిల్లా అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత కుటుంబాలను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టిందన్నారు. డ్వాక్రా మహిళలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు నిలిపివేయాలి

- నరమేధాన్ని భారత ప్రభుత్వం నిలువరింపజేయాలి
- ధర్మపరిరక్షణ సమితి నాయకులు కుమార్, జ్యోతి
- ములుగులో భారీ నిరసన ర్యాలీ

**ములుగు, మహా:** పొరుగుదేశమైన బంగ్లాదేశ్ లో హిందూ సన్యాసులు, హైందవులపై జరుగుతున్న క్రూరమైన దాడులు, నరమేధాన్ని నిలువరింపజేయాలని, వారిని రక్షించాలని ధర్మపరిరక్షణ సమితి జిల్లా నాయకులు గంధ్రకోట కుమార్, వాంకుడోతు జ్యోతి భారత ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ములుగులోని ఎస్బీఐ నుంచి ఏరియా ఆస్పత్రి మీదుగా బస్టాండ్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఆకృత్యాలతో భారతదేశం సహకారంతో బంగ్లాదేశ్ 1971లో




ఏర్పడిందని, అక్కడ 11శాతం హిందు మైనారిటీలు ఉన్నారన్నారు. ఏళ్ల తరబడి హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని నెలల క్రితం రిజర్వేషన్ల పేరుతో అల్లరిమూకలు జరిపిన హింసాత్మక సంఘటనల్లో వందలాది మంది హిందువులు మృతిచెందారన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ చేస్తున్న అరాచకాలను నిలువరింపజేసేలా భారత్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందువుల రక్షణ కోసం పనిచేస్తున్న ఇస్కాన్ లాంటి సంస్థలపై పగబట్టి వారిపక్షాన పోరాడుతున్న ఇస్కాన్ స్వామీజీ కృష్ణ ప్రభుదాస్, శ్యామ్ దాస్ ప్రభులను అక్కడి పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. వారిని వెంటనే విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, మహిళామూర్తులు, అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ధర్మపరిరక్షణ సమితి నాయకుడు కొండి సాంబశివ, ముక్కు సుబ్బారెడ్డి, మహేందర్, భాస్కర్ రెడ్డి, బలరాం, రమేష్, దేవేందర్, గోవింద్ నాయక్, వాసుదేవరెడ్డి, నాగరాజులతోపాటు సుమారు 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని డిపోల్లో బస్సుల సంఖ్య పెంచాలి..!

## ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

### అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలి..
### కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి..

**మహ సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టి 3000 బస్సులు రద్దు చేసి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని రద్దయిన బస్సులను పునరుద్ధరించి,కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ మహిళలకు ఉచితం బస్సు పథకాన్ని హర్షిస్తున్నామని అదేవిధంగా 3000 బస్సులు రద్దు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.బస్సులు రద్దు చేయడం వల్ల బస్సులు సరిపోక మహిళలతో పాటు ఇతర ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా బస్సులో మహిళలను అవమానాలకు గురి చేస్తున్నారని చేస్తున్నారని అన్నారు. ప్రతి డిపోలో బస్సుల సంఖ్య పెంచి మారుమూల పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలని,మహిళలని అవమానించకుండా చూడాలని అన్నారు.విద్యార్థులకు ప్రత్యేక



బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నర్సయ్య, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబాబు, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి సంతోషి మాతా, పార్టీ నాయకులు మోహన్, నారాయణ, రమేష్, ప్రసాద్, జలంధర్, ఎల్లమ్మ, పద్మ, విజయ్, రాము,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మాలలను కించపరుస్తూ మాట్లాడితే ఊరుకునేది లేదు

**నిర్మల్ మహా :** డిసెంబర్ ఒకటిన జరిగిన మాలల సింహ గర్జన సభ విజయవంతం అవడంతో చూసి ఓర్వలేక మంద కృష్ణ మాదిగ మాలలను కించపరుస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని జిల్లా కన్వీనర్ లు బత్తుల రంజిత్, కుంటోళ్ల వెంకటస్వామి అన్నారు, మాల నాయకులను గాని మాలకులస్తులను గాని మరోసారి అవమానిస్తూ మాట్లాడితే రాబోవు రోజులలో వారికి తగిన బుద్ధి చెప్తామన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు, ఈ సందర్భంగా మాలల సింహ గర్జన కార్యక్రమానికి నిర్మల్ నుండి వేలాది గా తరలి వచ్చిన మాల



సంఘం సభ్యులు అందరికీ నిర్మల్ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు పురుషోత్తమ్, బొడ్డు లక్ష్మణ్, ఆకుల రమేష్, సతీష్ తదితరులు ఉన్నారు

# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆపాలి -ఆర్ఎస్ఎస్

**నిర్మల్ మహా :** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు అన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద సంఘీభావ సభను ఏర్పాటు చేశారు. భారత,బంగ్లాదేశ్ ప్రభుత్వాలు స్నేహపూర్వక వాతావరణంలో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సోదరులు, అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు.



# యాపల్ గూడలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

### ముఖ్య అతిథిగా హాజరైన అర్కాల నర్సా రెడ్డి

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లాలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ఏడాది పూర్తి కావడంతో ప్రభుత్వం ఈ ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పర్యటనకు కు విచ్చేసిన విజయోత్సవ సంబరాల అసెంబ్లీ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అర్కాల నర్సా రెడ్డి ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్ గూడలో జరిగిన విజయోత్సవ సంబరాలలో పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు డప్పు చప్పుళ్లతో, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించారు. ముందుగా కొమురం భీమ్ , అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. దారిపొడవునా ప్రజలకు అభివాదం చూపిస్తూ ముందుకు సాగారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే ఆపార్టీ లక్ష్య మన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తూ



ఓట్లు వేయించుకొని పబ్బం గడుపుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇండ్లిచ్చిందని ప్రస్తుతం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు ఇండ్లు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,లోక ప్రవీణ్ రెడీ, ఆదిలాబాద్ రూరల్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్చెట్టి నాగన్న,మామిల్ల భూమయ్య,అరిగేల కిష్టయ్య,సార్ల సత్యనారాయణ,పార్ల సురేష్,డేరా కృష్ణ రెడ్డి,సట్ల నాగన్న,క్యాతం శివ ప్రసాద్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,నిమ్మల గౌతమ్ రెడ్డి,భావ్నే దత్తు,గుమ్మడి గణేష్,దాసరి ఆశన్న,వామన్,అశోక్,నరిగి ఆశన్న యాదవ్,మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్, సీఎంలచే
# ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం

## ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

**హైదరాబాద్, మహా :** ప్రజాపాలనప్రజా విజయోత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా శాల్పారామంలో దాదాపు 106 షాపులతో ఇందిరా మహిళా శక్తి నైట్ బజార్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో శిల్పా రామంలో ఏర్పాటు చేయనున్నమహిళా శక్తి నైట్ బజార్ ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సందర్శించారు. ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ల ను ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పం కావడంతో నైట్ బజార్ లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే స్టాల్ ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావడంతో వాటిని సీఎస్ పరిశీలించారు. స్టాల్ నిర్వాహకులకు, సందర్శకులకు తాగునీరు, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. నైట్ బజార్ లో లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు .ఈ నైట్ బజార్ లో స్వయం శక్తి మహిళా సంఘాలు తయారు చేయబడిన పిండి వంటకాల స్టాల్స్, హస్తకళలకు చెందిన స్టాల్స్, హహిళలు స్వయంగా



తయారు చేసిన పలు ఉత్పత్తులకు చెందిన స్టాల్స్, పలు శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రారంబోత్సవానికి గవర్నర్, ముఖ్యమంత్రి తో పాటు పలువురు ప్రముఖులు, మహిళలలు, సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ పర్యటనలో పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ లోకేష్ కుమార్ , సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో వరుస ఏసీబీ దాడులు

### రెడ్ హ్యాండెడ్ గా చిక్కుతున్న లంచావతారాలు

**నిర్మల్ మహా :** నిర్మల్ లో వరుస ఏసీబీ దాడులు జిల్లాలో సంచలనం రేపుతున్నాయి. గత రెండు నెలల్లో ముగ్గురు అధికారులు పట్టుబడ్డారు. ఈ నేపథ్యంలో మరో జిల్లా స్థాయి అధికారి ఏసీబీ



అధికారులకు చిక్కాడు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏడి గా పనిచేస్తున్న శ్రీనివాస్ దడువాయి లైసెన్స్ కొరకు కార్యాలయంలో 7000 రూపాయలు లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిర్మల్లోని బుధవార్ పేటకు చెందిన వెంకటి అనే యువకుడు లైసెన్స్ కోసం మార్చిలో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే లైసెన్స్ మంజూరు కావాలంటే పదివేల రూపాయలు ఇవ్వాలని ఏడి సూచించడంతో 7వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం వెంకట్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

### యూత్ కాంగ్రెస్ బోథ్ నియోజక వర్గ అధ్యక్షుడిగా బద్ధం పోతారెడ్డి విజయం

**ఆదిలాబాద్ మహా :** యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ అధ్యక్ష బరిలో నిలిచిన బద్ధం పోతారెడ్డి ఆన్లైన్ ఓటింగ్ ద్వారా జరిగిన ఎన్నికలలో రెండవ సారి విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అన్ని విధాలుగా ప్రోత్సహించిన బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలందరి విజయమని తనపై నమ్మకం తో తన విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకి, నాయకులకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. గజేందర్ నాయకత్వం లో యువకులందరిని కలుపుకొని నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.




## విఠల్ రెడ్డిని విమర్శిస్తే
# ఉరుకునేదే లేదు

### బీజేపీ, బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు



**నిర్మల్, మహా :** ముధోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు గడ్డిగారి విఠల్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్టీ శ్రేణులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, ఎల్పిజి పై 500 సబ్సిడీ, రైతులకు వడ్ల పైన 500 బోనస్ తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి, బిఆర్ఎస్ వాళ్లు విమర్శించడం సరికాదని అన్నారు. బిజెపి వాళ్లకు అభివృద్ధి చేయడం చేతకాక ప్రజల కోసం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అనేక కార్యక్రమాలు సీఎం రిలీఫ్ ఫండ్, అభివృద్ధి ప్రొసీడింగ్ కాపీలు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు అందిస్తుంటే చూడబుద్ధిగాక విమర్శించడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే వద్ద పదవులు అనుభవించి స్వార్థం కోసం వేరే పార్టీలో చేరి ఇప్పుడు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాజన్న, ఏఎంసి వైస్ చైర్మన్ ఫారూఖ్, నాయకులు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## బేల మార్ట్‌లో
# దొంగతనం



### కళ్లు గప్పి రూ.5.97 లక్షలతో ఉడాయించిన దుండగులు

**ఆదిలాబాద్ మహా :** బేల మండల కేంద్రంలోని ఓ మార్ట్ లో మధ్యాహ్నం దొంగతనం జరిగింది. 3:45 నిముషాలకు గుర్తు తెలియని వ్యక్తులు చేతి వాటం ప్రదర్శించి 5.97 లక్షల నగదును దొంగలించి ఉడాయించారు. ఆలస్యంగా గమనించిన దుకాణ యజమాని దుండగులను చూసి వెంబడించగా అప్పటికే పరారయ్యారు.ఈ విషయమై స్థానిక పోలీసులకు సమాచారం అందించగా స్థానిక సీఐ , ఎస్సై సిబ్బందితో కలిసి మార్ట్ లో ఉన్న సీసీ పుటేజిలను పరిశీలించారు. యజమాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌దే హవా

## 526 మిలియన్ చదరపు అడుగులు సొంతం

### విలువ రూ.4.5 లక్షల కోట్లు: వెస్టియన్ తాజా నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** దేశంలోని 7 ప్రధాన నగరాల్లో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్)లకు చెందిన ఆఫీస్ స్పేస్ 526 మిలియన్ చదరపు అడుగులుగా ఉన్నదని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ మంగళవారం తెలిపింది. 'రీట్స్: రీషేపింగ్ ఇండియాస్ కమర్షియల్ స్పేస్' పేరిట విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు వెల్లడించింది. ఈ స్టాక్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లుగా ప్రకటించింది. హైదరాబాద్, ఢిల్లీఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, కోల్‌కతా నగరాల్లో మొత్తం 884.1 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్‌ఏ కార్యాలయ స్థలాలున్నాయని వెస్టియన్ డాటా చెప్తున్నది. ఇందులో రీట్స్‌కు చెందినదే 526.3 మిలియన్ చదరపు అడుగులని, దీని విలువ రూ.4.5 లక్షల కోట్లు అని స్పష్టం చేసింది. దీనిలో స్టాక్ మార్కెట్లలో నమోదైన రీట్స్‌ల్లో మూడింటికి చెందినదే 110.7 మిలియన్ చదరపు అడుగులుగా ఉందని వివరించింది.

### హైదరాబాద్ టాప్

ఆయా నగరాలపరంగా చూస్తే.. హైదరాబాద్‌లోని మొత్తం ఆఫీస్ స్పేస్‌లో దాదాపు 74 శాతం రీట్స్ ఆధ్వర్యంలోని ఆఫీస్ స్పేసే కావడం గమనార్హం. అలాగే ముంబై, పుణెల్లోగల ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌కు చెందినదే 50 శాతం. అయితే ఈ విషయంలో 24 శాతంతో కోల్‌కతా ఆఖర్లో ఉన్నట్టు వెస్టియన్ తెలియజేసింది. ఇక ఈ ఏడు ప్రధాన నగరాల్లో రీట్స్‌కున్న ఆఫీస్ స్పేస్‌లో 60 శాతానికిపైగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీఎన్‌సీఆర్‌లలోనే ఉన్నది. ఇదిలావుంటే భారతీయ రీట్ సంస్థల్లో 4 మాత్రమే స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయని, వీటి ఆధ్వర్యంలో అటు రిటైల్, ఇటు ఆఫీస్ మార్కెట్లలోని స్పేస్ 125 మిలియన్ చదరపు అడుగులని వెస్టియన్ ఈ సందర్భంగా తెలిపింది.

### 2014లో రీట్స్ మొదలు..

- 2019లో స్టాక్ మార్కెట్లలోకి.
- ప్రస్తుతం 4 రీట్స్ ట్రేడ్ అవుతుండగా, వాటిలో బ్రూక్‌ఫీల్డ్ ఇండియా రియల్ ఎస్టేట్ ట్రస్ట్, ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్, మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ రీట్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ఉన్నాయి.
- నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్‌కు రియల్ ఎస్టేట్ అసెట్స్ మాత్రమే ఉన్నాయి.





# వరుసగా నాలుగో రోజు..

## లాభాల్లో ముగిసిన సూచీలు..

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్‌ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది.

# జీఎస్టీలో 35 శాతం శ్లాబ్!

## త్వరలో పరిచయం చేసే దిశగా మోదీ సర్కారు అడుగులు

### సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్‌పై విధించే అవకాశం

### 21న జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) శ్లాబుల్లో కొత్తగా మరొకటి రాబోతున్నదా? ఇప్పుడున్న 5, 12, 18, 28 శాతం శ్లాబులకుతోడు ప్రత్యేకంగా గరిష్ఠ శ్రేణిలో మరో శ్లాబు ఉండబోతున్నదా? అంటే.. అవుననే సమాధానాలే కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందం.. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, వివిధ రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్‌పై 35 శాతం పన్ను వేయాలని ప్రతిపాదించింది మరి. ప్రస్తుతం ఇవన్నీ 28 శాతంలోనే ఉన్నాయి. ఇక సెస్సుతో కలిపితే పన్ను పోటు 57 శాతానికి చేరుతుండటం గమనార్హం. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందం ప్రతిపాదిత జీఎస్టీ రేట్ల సర్దుబాట్లపై తాజాగా సమావేశమైంది. ఈ క్రమంలోనే ఆరోగ్యానికి హానికరమైన, సమాజాన్ని పెడదోవ పట్టించేవాటిపై (సిన్ గూడ్స్) పన్నులను పెంచాలన్న నిర్ణయానికి సభ్యులు వచ్చారు.

**21న నిర్ణయం?**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో ఈ నెల 21న జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మంత్రుల బృందం చేసిన ఈ సిఫార్సులు చర్చకు రానున్నాయి. ఆపై తుది నిర్ణయం తీసుకునే వీలున్నది. అయితే పన్ను వసూళ్లను పెంచడంలో భాగంగానే ఆయా వస్తూత్పత్తులపై ఈ ట్యాక్స్ రేట్ల సర్దుబాట్లు అని సమాచారం. దీంతో ఖజానాను నింపుకోవడానికి భవిష్యత్తులో మరిన్ని వస్తూత్పత్తులను ఈ హై రేంజ్ కేటగిరీలోకే మోదీ సర్కారు తెస్తుందా? అన్న అనుమానాలూ తలెత్తుతున్నాయి.

**పన్ను రేట్ల సర్దుబాట్లు**

దుస్తులు, మరికొన్నింటిపైనున్న జీఎస్టీ మార్పులపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ క్రమంలోనే విలువనుబట్టి రూ.1,500దాకా 5 శాతం, రూ.1,50010,000 మధ్య 18 శాతం, రూ.10,000పైన 28 శాతం పన్నులు వేయాలని మంత్రుల బృందం నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తున్నది. మొత్తం 148 వస్తూత్పత్తులు, సేవలపై ప్రస్తుతం పడుతున్న పన్ను రేట్లను సవరించాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. ఇప్పుడు అత్యధిక వస్తూత్పత్తులు, సేవలు 18 శాతం శ్లాబులోనే ఉన్న సంగతి విదితమే.

**ఇదీ విధానం..**

జీఎస్టీ విధానంలో నిత్యావసరాలకు పన్ను మినహాయింపు (0 శాతం) లేదా కనిష్ఠ శ్లాబు 5 శాతం పన్ను పడుతున్నది. అయితే లగ్జరీ, ఆరోగ్యానికి హాని కలిగించే, సమాజంపై చెడు ప్రభావం చూపే వాటిపై గరిష్ఠంగా 28 శాతం పన్ను ఉన్నది. వీటిలో ఖరీదైన కార్లు, మోటర్‌సైకిళ్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి కన్జ్యూమర్ డ్యూరబుల్స్, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, కొన్ని రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్, క్యాసినోలు, లాటరీ తదితర ఆన్‌లైన్ గేమ్స్ ఉన్నాయి. ఈ 28 శాతం పన్నుకుతోడు అదనంగా 22 శాతం సెస్సు కూడా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా ముడి వజ్రాలు, రత్నాలపై పావు శాతం, బంగారంపై 3 శాతం జీఎస్టీ ఉన్నది. 2017 జూలై 1న జీఎస్టీని దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. వివిధ కేంద్ర, రాష్ట్ర పన్నులను కలిపి ఒకే దేశం, ఒకే పన్ను లక్ష్యంతో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం పరిచయం చేసింది.








# కొత్త బాధ్యతలు చేపట్టిన సారా టెండూల్కర్

క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ (Sachin Tendulkar) కుమార్తె సారా టెండూల్కర్ (Sara Tendulkar) కొత్త బాధ్యతలు చేపట్టారు. సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్ (STF) డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని సచిన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్ (Sachin Tendulkar Foundation).. మారుమూల గ్రామాల్లోని పిల్లలకు వైద్య సేవలు అందిస్తూ, పోషకాహార లోపాన్ని తగ్గించేలా సహాయ కార్యక్రమాలు చేపడుతోంది. లండన్‌లోని యూనివర్సిటీలో క్లినికల్ అండ్ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన సారా.. ఇప్పుడు ఈ ఆ ఫౌండేషన్ బాధ్యతలు చేపట్టడం పట్ల సచిన్ సంతోషం వ్యక్తం చేశారు. సారాకు వైద్య రంగంపై ఉన్న విద్యా పరిజ్ఞానం సమాజానికి మరింత తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు మారుమూల గ్రామాల్లోని చిన్నారులతో దిగిన ఫొటోలను సచిన్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సచిన్ ట్వీట్ చూసిన పలువురు సినీ, క్రీడా ప్రముఖులు సారాకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# కంగారులను వణికిస్తున్న జస్ప్రీత్ బుమ్రా..




బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా టీమిండియా ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే భారత జట్టు 10 ఆధిక్యంలో ఉన్నది. పెర్త్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలోని టీమిండియా ఘన విజయం అందుకున్నది. ఈ మ్యాచ్‌లో బుమ్రా విధ్వంసక బౌలింగ్‌తో ఆస్ట్రేలియా కుప్పకూలింది. ప్రస్తుతం ఆ జట్టు ఈ నెల 6 నుంచి అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌లో అతన్ని ఎదుర్కొనేందుకు ప్రణాళికలు వేస్తున్నది. అడిలైడ్ టెస్ట్‌కి ముందు ఆస్ట్రేలియా జట్టుతో పాటు మీడియాలోనూ బుమ్రా గురించే చర్చ సాగుతున్నది. పెర్త్ టెస్ట్‌లో 72 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టి భారత్‌కు 295 పరుగుల విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్‌ను ఆస్ట్రేలియా వెటరన్స్ తుఫానుతో పోల్చారు. అడిలైడ్ టెస్ట్‌లో బుమ్రాను ఎదుర్కోవాలని ఆ జట్టు మాజీ ప్లేయర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ఆసిస్ జట్టుకు సూచించాడు.

### ఆస్ట్రేలియాపై మెరుగ్గా బుమ్రా రికార్డు..

ఆస్ట్రేలియాపై బుమ్రా రికార్డు మెరుగ్గానే ఉన్నది. ఆసిస్ గడ్డపై ఎనిమిది టెస్టులు ఆడిన బుమ్రా 18.80 సగటుతో మొత్తం 40 వికెట్లు తీశాడు. అడిలైడ్ టెస్ట్‌లో బుమ్రాను పింక్ బాల్‌తో ఎదుర్కోవడం కష్టమేనని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. ఎందుకంటే పింక్ బాల్ చాలాసమయం పాటు మెరుస్తూ ఉంటుంది. ఇది ఫాస్ట్ బౌలర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా పింక్ బాల్ టెస్ట్‌లో బుమ్రాకు మంచి రికార్డే ఉన్నది. ఈ మిస్టరీ బౌలర్ మూడు డేనైట్ టెస్టులో ఆడాడు. ఇందులో 14.50 సగటుతో పది వికెట్లు తీశాడు. 2020 అడిలైడ్ టెస్ట్‌లో కేవలం రెండువికెట్లే తీయగలిగాడు. పెర్త్ టెస్ట్‌లో ఘోర పరాజయం తర్వాత ఆస్ట్రేలియా వికెట్ కీపర్ అలెక్స్ కారీ.. మిస్టరీ బౌలర్‌పై ప్రశంసలు కురిపించాడు. బుమ్రా ఓ గొప్ప ఔలర్ అని.. భారత జట్టు బౌలింగ్ బాధ్యతలను తన భుజాలపై మోస్తున్నాడన్నాడు.

### ఓపిగ్గా ఉండాలన్న గిల్‌క్రిస్ట్..

తమ బ్యాటర్స్ ప్రపంచస్థాయి ఆటగాళ్లని.. ఎప్పుడూ బౌలర్లను ఎదుర్కొనేందుకు పరిష్కారాలను కనుక్కుంటారన్నాడు. తమ బ్యాటర్లు సెకండ్ స్పెల్‌లో బంతిని బాగా ఎదుర్కొంటారని ఆశిస్తున్నట్లు చెప్పాడు. బంతి పాతబడుతున్నకొద్దీ బ్యాటింగ్‌ను మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పాడు. రెండో ఇన్నింగ్స్‌లో ట్రావిస్ హెడ్ ఎలా ఎదురుదాడి చేసాడో పెర్త్‌లో చూశామని.. ఇదే నమ్మకం ఉందన్నాడు. బుమ్రాతో పాటు ఇతర భారత బౌలర్లను ఖచ్చితంగా ఎదుర్కొంటామన్నారు. అడిలైడ్ టెస్ట్‌పై గిల్‌క్రిస్ట్ స్పందిస్తూ బుమ్రాను ఆస్ట్రేలియా బ్యాటర్లు ఓపికగా ఉండాలని సూచించాడు. బుమ్రా ఎక్కువ సేపు బౌలింగ్ చేయాలని.. తద్వారా స్టీవ్ స్మిత్ వంటి దిగ్గజాలు తిరిగి ఫామ్‌లోకి రావచ్చన్నాడు. మార్కస్ లాబుష్చాగ్నే మొదట్లో కనీసం 50 బంతులను ఓపికగా ఎదుర్కోవాలని.. ఆ తర్వాత సరైన దిశలో సాగుతారని చెప్పాడు.

## బుమ్రాపై అలిస్టర్ కుక్ ప్రశంసలు

ఇక ఇంగ్లండ్ గ్రేట్ బ్యాట్స్‌మెన్ అలిస్టర్ కుక్ సైతం బుమ్రాను మెచ్చుకున్నాడు. పెర్త్ టెస్ట్‌లో మొదట బ్యాటింగ్ చేయడం సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించాడు. కెప్టెన్ మరొకరయి ఉంటే.. మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకునేవాడని.. కానీ, బుమ్రా అలా చేయలేదన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 150 పరుగులకే కుప్పకూలిన భారత జట్టు సహనం కోల్పోకపోవడం మరింత ఆశ్చర్యం కలిగించిందన్నాడు. బుమ్రా నాయకత్వంలో ఆస్ట్రేలియాను కేవలం 104 పరుగులకే కట్టడి చేయడం ద్వారా టెస్ట్‌లో ఆధిక్యం సాధించిందని.. తొలి టెస్టులో ముందుగా బ్యాటింగ్ చేయడం భారత జట్టు ధైర్యంగానూ, ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించగలదన్న విశ్వాసంతో ఉందని ప్రశంసించాడు. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ని తుది 11 మంది జట్టులోకి తీసుకోకపోవడంపై స్పందించాడు. టెస్టుల్లో 500 వికెట్లు తీసిన బౌలర్ అశ్విన్ అని.. అన్ని రంగంలోకి దించకపోవడంపై ఎంత ధైర్యంగా ఉన్నారో (టీమిండియా) ఆలోచించాలని చెప్పాడు. అశ్విన్ అద్భుతమైన బౌలర్ అని.. అతను ఎప్పుడూ బెస్ట్ ప్రదర్శన చేస్తాడని.. జట్టు మద్దతు తెలుపుతుందన్నాడు.

# కివీస్‌కు షాక్

## డబ్ల్యూటీసీ పాయింట్లలో కోత




**దుబాయ్:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో ఉన్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు షాక్ తగిలింది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో క్రిస్ట్‌చర్చ్‌లో జరిగిన తొలి టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఆ జట్టుకు మూడు పాయింట్ల కోత విధిస్తూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. పాయింట్ల కోతనే గాక ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులోనూ 15 శాతం జరిమానా పడింది. కివీస్‌తో పాటు ఇంగ్లండ్‌కూ ఇది వర్తించనుంది. దీంతో న్యూజిలాండ్ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం 47.92 పాయింట్ల శాతంతో ఐదో స్థానంలో నిలిచింది. ఇక ఆ జట్టు ఫైనల్ రేసులో నిలవాలంటే తర్వాత ఆడబోయే రెండు టెస్టులలోనూ గెలిచి ఇతర జట్ల ఫలితాలు తమకు అనుకూలంగా వస్తేనే అవకాశముంటుంది.




## పవన్ క్రేజ్.. సీజ్ ద షిప్

### టైటిల్‌ను రిజిస్ట్రేషన్ చేసుకున్న అగ్ర నిర్మాణ సంస్థ


డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మొన్న కాకినాడ పోర్టులో హల్‌చల్ చేసిన విషయం తెలిసిందే. పనామా దేశానికి చెందిన ఒక షిప్‌లో అక్రమంగా విదేశాలకు తరలి వెళుతున్న రేషన్ బియ్యంను పట్టుకుని సీజ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే షిప్‌లో బియ్యాన్ని పట్టుకున్న అనంతరం పవన్‌కల్యాణ్ సీజ్ ద షిప్ అంటూ పలికిన విషయం తెలిసిందే. సినిమా లెవల్ ఎలివేషన్‌తో ఈ మాట అనడంతో సోషల్ మీడియా అంతటా ఆరోజు సీజ్ ద షిప్ అనే డైలాగ్ బాగా వైరల్ అయ్యింది. పవన్ ఫ్యాన్స్ కూడా ఈ మాటను బాగా ట్రెండ్ చేశారు. ఇదిలావుంటే తాజాగా సీజ్ ద షిప్ అనే టైటిల్‌ని తాజాగా రిజిస్ట్రేషన్ చేసుకుంది టాలీవుడ్‌కి చెందిన నిర్మాణ సంస్థ. తెలుగు ఇండస్ట్రీకి చెందిన ఆర్ ఫిలిం ఫ్యాక్టరీ.. సీజ్ ద షిప్ (Seize The Ship) అనే టైటిల్‌ను రూ.1000లకు నమోదు చేసుకుంది. ఏడాది పాటు టైటిల్ హక్కులు వర్తించనున్నాయి.



## బికినీయే పెద్ద సమస్య అయ్యిందన్న నయన్..!

### ఈ మధ్య కాలంలో వివాదాలతోనే..

ఈ మధ్య కాలంలో సినిమాలతో కన్నా వివాదాలతోనే ఎక్కువగా వార్తల్లో ఉంటున్నారు సీనియర్ బ్యూటీ నయనతార. రీసెంట్‌గా తన పర్సనల్ ప్రొఫెనల్ లైఫ్ నేపథ్యంలో ఓ డాక్యుమెంటరీ చేసిన నయన్, ఆ షోలో కెరీర్ ఎర్లీ డేస్‌లో ఎదురైన ఇబ్బందుల గురించి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. లేటెస్ట్ షోలో తన కెరీర్ ఎర్లీ డేస్‌లో ఎదురైన ఇబ్బందుల గురించి మాట్లాడారు నయనతార. గజిని సినిమాలో తన లుక్స్ విషయంలో అప్పట్లో దారుణమైన ట్రోల్స్ వచ్చాయని గుర్తు చేసుకున్నారు.



## హావభావాలు బాగున్నాయి

రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. త్వరలోనే టీజర్ విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్ చూసిన అగ్ర దర్శకుడు సుకుమార్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రష్మిక క్లోజప్ షాట్స్, ఆమె హావభావాలు బాగున్నాయని, దర్శకుడు సరైన యాక్టర్స్‌ని సెలక్ట్ చేసుకున్నాడని సుకుమార్ అభినందించారు. ఈ చిత్రానికి కెమెరా: కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాణం: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటైర్టైన్మెంట్స్. ఇదిలా వుంటే.. రష్మిక నటించిన తాజా చిత్రం 'పుష్ప2' ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. దీంతో పాటు ఆమె హిందీలో ఛావా, సికందర్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

## పా..పా.. ట్రైలర్ విడుదల




**మహా:** తమిళ బ్లాక్‌బస్టర్ మూవీ 'డా..డా' మూవీ తెలుగులో 'పా.. పా..' పేరుతో జేకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ఈ మూవీ ఆంధ్ర, తెలంగాణతోపాటు అమెరికా, ఆస్ట్రేలియాలలోనూ గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా మూవీ ట్రైలర్‌ను క్రేజీ డైరెక్టర్ మారుతి విడుదల చేశారు. అనంతరం డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. తమిళ సెన్సేషనల్ మూవీ 'డా..డా' తెలుగులో 'పా.. పా..' పేరుతో విడుదలవ్వడం సంతోషంగా ఉందని, ఈ సినిమా తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమంటూ ఆకాంక్షించారు. ఈ సబ్జెక్ట్ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందన్నారు. చిత్రయూనిట్‌కు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.

గత ఏడాది తమిళంలో 'డా..డా' మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన ఈ సినిమా తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు రూ. 30 కోట్ల వరకు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. హార్ట్ టచ్ అయ్యే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్‌గా నిలిచాయి. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాలోని పాటలు చాలా హైలెట్ గా నిలుస్తాయని చెబుతున్నారు. తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుందని నిర్మాత నీరజ కోట తెలిపారు. భావోద్వేగం, ప్రేమ, కామెడీ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్టు అవుతుందని, బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదల చేయబోతున్నారని చెప్పారు.

ఈ సినిమాలో కవిన్ అపర్ణా దాస్ లు హీరోహీరోయిన్ గా నటిస్తున్నారు. జెన్ మార్టిన్ మ్యూజిక్ అందించగా, వీటీవీ గణేష్, ప్రదీప్ శక్తి, భాగ్యరాజాతో పాటు పలువురు ప్రముఖులు ఈ సినిమాలో నటిస్తున్నారు. రవి వర్మ ఆకుల ఈ సినిమాకు సాహిత్యం అందించగా, కదలి రాంబాబు, అశోక్ దయ్యాల పీఆర్వోగా చేస్తున్నారు.



## పుష్ప డైలాగ్ దించేసిన ఆర్ఎక్స్ 100 బ్యూటీ పాయల్ రాజ్‌పుత్

తెలుగు రాష్ట్రాలతోపాటు పాన్ ఇండియావైడ్‌గా ఇప్పుడంతా పుష్పరాజ్ మేనియా కొనసాగుతుంది. సుకుమార్ దర్శకత్వంలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ (Allu Arjun) టైటిల్ రోల్ పోషించిన సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ (Pushpa 2 The Rule) డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే థియేటర్ల వద్ద మోత మోగిపోతుంది.

పుష్ప అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్ ఫైర్ అంటూ సాగే డైలాగ్స్‌ను అనుసరిస్తూ మూవీ లవర్స్ చేస్తున్న వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఆర్ఎక్స్ 100 భామ పాయల్ రాజ్ పుత్ ఈ డైలాగ్ డబ్‌స్మాష్ వీడియో చేసింది. గ్లామర్‌తో మెస్మరైజ్ చేస్తూ పుష్పరాజ్ స్టైల్‌లో ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ సేమ్ డైలాగ్‌ను చెప్పింది. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇదిలా ఉంటే మరికొన్ని గంటల్లో పుష్ప స్పెషల్ షోలు పడబోతున్నాయని తెలిసిందే. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

ANN తెలుగు
మహా పత్రిక
09
గురువారం, హైదరాబాద్ | 05-12-2024 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM

# వింత జబ్బులతో వీధి కుక్కలు

## పట్టించుకోని అధికారులు.. భయాందోళనలో ప్రజలు



**కొత్తగూడెం, డిసెంబర్ 4, మహా:** గత కొంత కాలం నుండి వీధి కుక్కలలో శారీరక మార్పుతోపాటు వింత జబ్బులు ఏర్పడి కుక్కలు అరిచే అరుపుల్లో మార్పులు కనపడడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో మండలంలోని పలు గ్రామాలలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. కొత్తగూడెంలోని చుంచుపల్లి, సుజాతనగర్ మండలంలో గత కొన్ని నెలల నుండి వీధి స్వైర విహారం చేస్తున్నాయి. ఆ కుక్కల చర్మం పొలుసులుగా ఊడిపోవడంతోపాటు చిన్న చిన్న గాయాలుగా ఏర్పడి చూడడానికి వికారంగా కనిపించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ కుక్కలు ప్రజలకు ఏమైనా హాని చేస్తాయో ఏమోనని ప్రజలు హడలిపోతున్నారు. ఈ కుక్కలు ఒక వేళ కరిచినట్లయితే ఎలాంటి తీవ్రమైన జబ్బులను ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

### పశు వైద్య నిపుణుల వివరణ

ఈ విషయమై డాక్టర్ జి ఆనంద్ రావును వివరణ కోరగా ఈ మధ్యకాలంలో కుక్కలకు ఈ వ్యాధి సోకి రోడ్ల పైన విపరీతంగా సంచరిస్తున్నాయని, అది ఒక అంటూ వ్యాధిని ఒక కుక్కనుండి మరొక కుక్కకు వ్యాప్తి చెందుతుందని వివరించారు. దానికి సంబంధిత వైద్యం పశు వైద్య శాలలలో అందుబాటులో ఉందని, ఎవరైనా చొరవ తీసుకొని వాటిని తీసుకొని వస్తే తాము వైద్యం అందిస్తామని తెలిపారు. అవి కరిస్తే మనుషులకు కూడా ప్రమాదమేనని, ఈ నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పెంపుడు కుక్కలకు ఆ వ్యాధి వస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించి వైద్యం అందించాలని, మనుషులు కూడా కుక్కలకు వైద్యం చేపించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.





## తాడ్వాయి పస్రా రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

**తాడ్వాయి, డిసెంబర్ 4, మహా:** తాడ్వాయి, పస్రా రహదారిపై బుధవారం బస్సు, లారీ ఢీకొన్నాయి. విషయం తెలుసుకున్న తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. కొంతమంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# మళ్లీ భూకంపం

## కొద్ది రోజుల్లో వచ్చే అవకాశం

### ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త హెచ్చరికలు



**హైదరాబాద్, మహా:** తెలుగు రాష్ట్రాల్లో త్వరలో మరోసారి భూ ప్రకంపనలకు అవకాశం ఉందని ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త డా.శేఖర్ హెచ్చరించారు. అయితే బుధవారం ఉదయం వచ్చిన ప్రకపంపనలతో పోలిస్తే తక్కువ తీవ్రతతో ఈ ప్రకంపనలు ఉంటాయన్నారు. పాత భవనాలు, పగుళ్లు గల నిర్మాణాలను ఖాళీ చేయడం మేలని సూచించారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో భూకంపం వచ్చిందన్నారు. రిక్టర్ స్కేలుపై 6 లోపు ప్రమాదాలు జరగవని, మన దగ్గర ఈ ముప్పు లేదని శేఖర్ తెలిపారు. ప్రస్తుతం వచ్చిన భూకంపం తీవ్రత 5.3 గా ఉందని , ఇక రాబోయే రోజులు అంత తీవ్రత ఉందని చెప్పారు.. ఇక హైదరాబాద్ జోన్ 2 పరిధిలో ఉండటంతో భూ కంప ప్రభావం చాలా స్వల్పంగా మాత్రమే ఉంటుందన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో స్వల్ప భూప్రకంపనలు..

తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి జనం పరుగులు తీశారు. విజయవాడలో కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. జగ్గయ్యపేట పట్టణం, పరిసర గ్రామాల్లో కంపించింది భూమి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లోని గంపలగూడెం విస్సన్నపేట మండలాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూమి 2 సెకన్లపాటు కంపించింది. హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్ ప్రాంతాల్లో స్వల్పంగా భూమి కంపించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 5 సెకన్లపాటు స్వల్పంగా కంపించింది. కొత్తగూడెంతో పాటు మణుగూరు, భద్రాచలం మండలాల్లో స్వల్పంగా కంపించింది. చర్ల, చింతకాని, నాగులవంచ మండలాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. ఉదయం 7.26 గంటలకు భూమి స్వల్పంగా కనిపించింది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు భయాందోళనలు చెందారు. అలాగే, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో భూమి స్వల్పంగా కంపించింది. ములుగు కేంద్రంగా ఉదయం 7.27 గంటలకు స్వల్ప భూకంపం సంభవించిందని అధికారులు గుర్తించారు. రిక్టర్స్ స్కేలుపై 5.3 భూకంప తీవ్రత నమోదైంది.

# ప్రతి రైల్వే టిక్కెట్‌పై 46 శాతం భరిస్తున్నాం

## ఈ రాయితీ అన్ని తరగతుల ప్రయాణికులకు

## లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర రైల్వే మంత్రి వెల్లడి



**మహా, జాతీయం:** లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. అన్ని రకాల టికెట్లపై ఏటా రూ.56,993 కోట్ల రాయితీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ''ప్రతి రైల్వే టిక్కెట్ పై భారత రైల్వే 46 శాతం రాయితీ ఇస్తోంది. ఒక్కో ప్రయాణికుడు టికెట్ పై రూ.100 వెచ్చించాల్సిన చోట రూ.54 మాత్రమే ఖర్చు పెట్టేలా చూస్తున్నాం. ఈ రాయితీ అన్ని తరగతుల ప్రయాణికులకు వర్తింపజేస్తున్నాం'' అని వివరించారు. అత్యంత వేగవంతమైన రైల్వే సేవలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ''భుజ్, అహ్మదాబాద్‌ల మధ్య ఇప్పటికే నమో భారత్ రైలు సేవలను ప్రారంభించాం. ఈ రెండు ప్రాంతాల మధ్య 359 కిలోమీటర్లు ఉండగా.. కేవలం 5 గంటల 45 నిమిషాల్లో గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. భారత రైల్వే అందిస్తున్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి చెందుతున్నట్లు భావిస్తున్నాం'' అని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత




## డీఎఫ్ఓ కోటేశ్వరరావు

**మంగపేట, డిసెంబర్ 4, మహా:** అటవీ శాఖ డిప్యూటీ అధికారి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం మంగపేట మండలం కోమటిపల్లి శివారులోని ముక్కిడి పోచమ్మ దేవాలయం వద్ద అటవీ సంరక్షణ, అటవీ అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు, వన్యప్రాణి సంరక్షణ గురించి గుత్తికొాయ గూడెం ముక్కుడు పోచమ్మ శాంతి నగర్ గ్రామంలో ప్రజలకు వివరించారు. అటవీ సంరక్షణ మన అందరి బాధ్యత అని, చుట్టుప్రక్కల అటవీలోకి వచ్చే ప్రజలు, భక్తులు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోటేశ్వరరావు సూచించారు. అటవీ సంపదను కాపాడుకోవాల్సిన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు ప్రశాంత్ కుమార్, శ్రీలత, నవీన్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు..

## ఎంపిక ప్రక్రియ చేపట్టిన అధికారులు



**మహా, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వీరికి ఈవెంట్లను నిర్వహించారు. రన్నింగ్, జంపింగ్ ఇతర పరీక్షలు నిర్వహించారు. అర్హత సాధించిన వారికి ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనల అమలుపై శిక్షణ ఇచ్చి విధుల్లోకి తీసుకోనున్నారు. రాష్ట్రంలో 3 వేల మందికి పైగా ట్రాన్స్ జెండర్లుంటే.. వారిలో నగరంలోనే వెయ్యి మంది ఉన్నట్టు అంచనా. ఆసక్తిగల వారిని గుర్తించి నియమించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను గతంలో సీఎం ఆదేశించారు. ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో పోలీసులు, హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు. హోంగార్డుల తరహాలో ట్రాన్స్ జెండర్లను కూడా వాలంటీర్లుగా నియమించనున్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి పది రోజులపాటు ట్రాఫిక్ విధులపై శిక్షణ అందిస్తారు. వీరికి ప్రత్యేక యూనిఫాంతోపాటు ప్రతి నెల నిర్దేశిత స్టైపెండ్ ఇవ్వనున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**మంగపేట, డిసెంబర్ 4, మహా:** మండలంలోని కొత్త మల్లూరు గ్రామంలో ఇటీవలే మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజ నాగేష్ సతీమణి కుంజ సుశీల దశ దినకర్మల కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరై 25 కేజీల బియ్యం బ్యాగ్ తోపాటు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల ప్రచార కార్యదర్శి ఎరంగారి సురేష్, గ్రామ అధ్యక్షులు మాటూరి నరసింహారావు, మత్ససహకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్ట రామారావు, గ్రామ ఉపాధ్యక్షులు కుమారస్వామి, ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షులు శ్యామల మంగయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు బట్ట సాంబశివరావు, సీనియర్ నాయకులు సిరికొండ సమ్మయ్య చారి, మాటూరి పరమేశ్వరరావు, సోయం సంతోష్, శ్యామల భీమయ్య, పదం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.. కాంగ్రెస్ నేతలు కంచర్ల, ఆళ్ల



**కొత్తగూడెం, డిసెంబర్ 4, మహా:** కాంగ్రెస్ కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వాములను చేయాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళీ అన్నారు. బుధవారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చుంచుపల్లి మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, మురళీ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలు మొదలు సింగరేణి ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటనేది బీఆర్ఎస్, బీజేపీలకు రుచి చూపించి నియోజకవర్గంలో కాంగ్రెస్ కు తిరుగు లేదని చాటి చెప్పామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అదే జోష్ ను చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ తెలియజెప్పి స్థానిక ఎన్నికల్లో క్లిన్ స్విప్ చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరుసగా బీఆర్ఎస్ కు ప్రజలు ఓటు ద్వారా బుద్ది చెబుతున్నా కూడా గులాబీ పార్టీ నేతల బుద్ధి మాత్రం మారలేదని ప్రజలకు అందుతున్న పథకాలపై పిచ్చి కూతలు కూస్తున్నారని వారికి పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బుద్ది చెబుతామన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని, గత 4 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు మొదలుకుని మొన్నటి లోక్ సభ ఎన్నికల వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడ్డారని, ఇప్పుడు రానున్న స్థానిక ఎన్నికల్లో వాళ్ళను గెలిపించుకునే బాధ్యత తమపై ఉందని దాన్ని సమిష్టిగా పంచి మిమ్మల్ని గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సెంట్రల్ కమిటీ సభ్యులు వైశ్రీనివాస్ రెడ్డి, పెద్దబాబు, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతోటి పాల్, పూనెం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పరంజ్యోతి, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, మాజీ ఎంపీపీ బానోత్ కెస్లీ, గొల్ల శ్రీను, పెనగడప నాగరాజు, కనకరాజు, సునీల్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్ నాయక్, వెంకన్న, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ చైన్ మెన్ పరీక్ష

**మణుగూరు, డిసెంబరు 4, మహా:** అంతర్గత సర్వే మజ్దూర్లలో అర్హతగల అభ్యర్థులకు అసిస్టెంట్ చైన్ మెన్ ప్రమోషన్ కు బుధవారం పైలట్ కాలనీ ఎంవీటీసీ కార్యలయంలో రాత పరీక్ష, ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 12 పోస్టులకు గాను 10 మంది అభ్యర్థులు వ్రాతపరీక్ష, ప్రాక్టికల్ పరీక్షలో పాల్గొన్నారు. అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించారు. ఈ పరీక్షలో పాల్గొన్న అభ్యర్థులలో సీనియారిటీ, మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి ఫలితాలను నోటిస్ బోర్డ్ ద్వారా తెలియజేసి, ఎంపికైన అభ్యర్థులను ఖాళీలకు అనుగుణంగా అసిస్టెంట్ చైన్ మెన్ పోస్టులలో నియామకంచేయబడుతుందని డీజీఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు. ఈ పరీక్షల విధుల్లో సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సర్వేయర్ ఎండీ హుస్సైన్ పాషా, హెడ్ చైన్ మెన్ ఎం శ్రీనివాసరాజు, తదితరులు ఉన్నారు.

# మణుగూరులో యువ వికాసం

## ఉద్యోగ నియామక పత్రాలు అందుకునేందుకు యువ వికాసం

### చలో పెద్దపల్లి కార్యక్రమానికి తరలివెళ్లిన నవ ఉద్యోగులు..




**మణుగూరు, డిసెంబరు 04, మహా:** ప్రజా పాలన ఏడాది సంబురాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "యువ వికాసం" ఛలో పెద్దపెల్లి కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతరమంత్రులు, సింగరేణి చైర్మెన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం, ఐఆర్ఎస్, ఇతర డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా సింగరేణి నూతన ఉద్యోగ నియామక పత్రాలు అందుకునేందుకు నూతన ఉద్యోగులు బయలుదేరి వెళ్లారు. మణుగూరు నుండి కారుణ్య నియామకాల ద్వారా ఎంపికైన పదమూడు మంది, ఎక్స్ టర్నల్ పోటీ పరీక్షల ద్వారా ఎంపికైన తొమ్మిది మంది సెక్యూరిటీ సిబ్బందితో సహా సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన బస్సులో బుధవారం తెల్లవారుజామున జీఎం కార్యాలయం నుండి పెద్దపల్లికి బయలుదేరివెళ్లారు. సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. తమ పర్యటనకు ఎంతగానో తోడ్పాటు అందించిన మణుగూరు ఏరియాయాజమాన్యానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. యువ వికాసం పర్యటన నోడల్ అధికారిగా డిప్యూటీ పీఎం పీబీ అవినాష్, సహాయకునిగా శ్రీవత్సవాయి నవీన్, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్ డి నాసర్ పాషా, ఎస్&పీసీ సిబ్బంది ఎం. నరసింహారెడ్డి, కె రమేష్, నూతన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.